


# పెన్ పవర్

తెలుగు దిన పత్రిక — ప్రశ్నించడం మన హక్కు




సంపుటి : 1 సంచిక : 165 పేజీలు :8 సంపాదకులు : జి.ఎ.రావు ( ఆనంద్ గంట్యాడ) ప్రచురణ : బాపట్ల గురువారం 19 ఫిబ్రవరి 2026 వెల : 1/-రూ ॥

VOLUME :1 ISSUE 165 PAGES :8 EDITOR : G. A. RAO ( ANAND GANTYADA ) PUBLISHED : BAPATLA THU 19 FEBRUARY 2026 PRICE : 1/- RS

Simultaneously Published form Bapatla,Ongole,Visakhapatnam,Kakinada,Narasarao Peta, YSR Kadapa,Circulated by :Srikakulam,manyam,Vizianagaram,East Godavari,West Godavari,Eluru,Guntur,SPSR Nellore,Tirupati,Chittor,Kurnool,Anantapur



# విశాఖ తీరంలో నౌకాదళ విన్యాసాలు..

## ఐఎన్ఎస్ సుమేధపై రాష్ట్రపతి, సీఎం ప్రయాణం

- ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ వేడుకలకు హాజరైన ద్రౌపది ముర్ము
- వేడుకల్లో కదం తొక్కిన 71 యుద్ధ నౌకలు
- ప్రత్యేక ఆకర్షణగా 19 విదేశీ నౌకలు





పెన్ పవర్ డెస్క్:విశాఖ తీరంలో ఇంటర్నేషనల్ ఫ్లీట్ రివ్యూ (ఐఎఫ్ఆర్) వేడుకలు అట్టహాసంగా కొనసాగుతున్నాయి. ఈ వేడుకలకు రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ముతో పాటు ఏపీ గవర్నర్ అబ్దుల్ నజీర్, ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ హాజరయ్యారు. వేడుకల్లో భాగంగా నౌకాదళ సిబ్బంది నుంచి రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము గౌరవ వందనం స్వీకరించారు. అనంతరం ఆమె ఐఎన్ఎస్ సుమేధ యుద్ధ నౌకలో ప్రయాణించారు. రాష్ట్రపతితో పాటు గవర్నర్, సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కూడా పాల్గొన్నారు. సముద్ర అలలపై వరుసగా నిలిచిన యుద్ధ నౌకలను వారు వీక్షించారు.

**71 యుద్ధ నౌకల విన్యాసాలు..**

ఈ ఫ్లీట్ రివ్యూలో భారత నావికాదళ సత్తాతో పాటు ప్రపంచ దేశాల నౌకలు కూడా కదం తొక్కాయి. ఆరు వరుసల్లో మొత్తం 71 యుద్ధ నౌకలు పరేడ్ నిర్వహించాయి. భారత నేవీకి చెందిన 45 నౌకలతో పాటు కోస్ట్‌గార్డ్, మర్చంట్ నేవీ మరియు పరిశోధన నౌకలు ఇందులో పాల్గొన్నాయి. రష్యా, ఆస్ట్రేలియా, యూఏఈ వంటి వివిధ దేశాల నుంచి వచ్చిన 19 విదేశీ నౌకలు ప్రత్యేక ఆకర్షణగా నిలిచాయి. విశాఖ సముద్ర తీరం యుద్ధ నౌకల గర్జనలు, నావికాదళ విన్యాసాలతో సందడిగా మారింది. దేశ రక్షణలో నౌకాదళం పోషిస్తున్న కీలక పాత్రను ఈ వేడుక ప్రతిబింబించింది.



## మంత్రి కాన్వాయ్‌పై దాడి... బాల్క సుమన్ అరెస్టు

- క్యాతనపల్లిలోని నివాసంలో సుమన్‌ను అరెస్టు చేసిన పోలీసులు
- అడ్డుకునే ప్రయత్నం చేసిన కార్యకర్తలపై లాఠీఛార్జ్
- కాన్వాయ్‌పై దాడి కేసులో ఏ1గా బాల్క సుమన్

పెన్ పవర్ డెస్క్:తెలంగాణ రాష్ట్ర మంత్రి వివేక్ కాన్వాయ్‌పై దాడి కేసులో బీఆర్ఎస్ నాయకుడు, మాజీ ఎమ్మెల్యే బాల్క సుమన్‌ను పోలీసులు అరెస్టు చేశారు.

- మిగతా 2లో...




## చైనా రోబో డాగ్ కొని తామే అభివృద్ధి చేశామని ప్రచారం.. ఏఐ సదస్సులో యూనివర్సిటీ చీటింగ్

- సోషల్ మీడియాలో వీడియోలు వైరల్ కావడంతో బయటపడ్డ మోసం
- గల్గోటియాస్ యూనివర్సిటీని సదస్సు నుంచి బహిష్కరించిన నిర్వాహకులు
- విద్యార్థుల పరిశోధనల కోసమే వాడుతున్నట్లు వర్సిటీ వివరణ

- మిగతా 2లో...

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం... ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి

- రసాయనాలతో నెయ్యి తయారు చేశారని సిట్ రిపోర్ట్ ఇచ్చిందన్న అనిత
- పింక్ డైమండ్ పేరుతో గతంలో సభా సమయం వృథా చేశారని మండిపాటు
- సాక్షిలో రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని ఎద్దేవా

- మిగతా 2లో...



పెన్ పవర్ డెస్క్:తిరుమల లడ్డూలోని కల్తీ నెయ్యి వ్యవహారంపై సభలో చర్చించాలని వైసీపీ పట్టుబడుతున్న సంగతి తెలిసిందే. ఈ నేపథ్యంలో హోం మంత్రి అనిత మాట్లాడుతూ కల్తీ నెయ్యి వ్యవహారంపై అసెంబ్లీలో చర్చకు తాము సిద్ధమని అన్నారు. చర్చకు ఆధారాలతో రావాలని వైసీపీకి సవాల్ విసిరారు. ప్రజాహితం కోసం ఎలాంటి చర్చలకైనా తాము సిద్ధమని అన్నారు. అసెంబ్లీ మీడియా పాయింట్‌లో మాట్లాడుతూ ఆమె ఈ మేరకు సవాల్ విసిరారు.

## మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

- తిరుమల లడ్డూపై శాసనమండలిలో చర్చించాలన్న బొత్స సత్యనారాయణ
- ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే అని డిమాండ్
- వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలన్న బొత్స

2లో...



## నేను భారత్‌కు వస్తానో, రానో తెలియదు.. ఎందుకంటే!

### బాంబే హైకోర్టుకు తెలిపిన విజయ్ మాల్యా

- బ్రిటన్ దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నట్లు వెల్లడి
- ఎప్పుడు తిరిగి వస్తానో తెలియదన్న విజయ్ మాల్యా
- మాల్యా తరఫున స్టేట్‌మెంట్ సమర్పించిన న్యాయవాది అమిత్ దేశాయ్



పెన్ పవర్ డెస్క్:భారతీయ బ్యాంకులకు వేల కోట్ల రూపాయలు ఎగ్గొట్టి లండన్ పారిపోయిన వ్యాపారవేత్త విజయ్ మాల్యా తాను భారత్‌కు తిరిగి రాలేనని బాంబే

- మిగతా 2లో...

## ఆ ఒక్కటి తప్పు... జైలు జీవితం బాగా ఎంజాయ్ చేశాను



- బెయిల్ పై జైలు నుంచి విడుదలైన అంబటి రాంబాబు
- జైలులో బాత్రూంలో జారిపడటం మినహా తనకు ఎలాంటి ఇబ్బంది కలగలేదని వ్యాఖ్య
- తనను చంద్రబాబు, లోకేశ్ టార్గెట్ చేశారని తీవ్ర ఆరోపణలు
- కూటమి ప్రభుత్వంపై పోరాటం ఆగదని స్పష్టీకరణ

పెన్ పవర్ డెస్క్:రాజమండ్రి సెంట్రల్ జైలు నుంచి 18 రోజుల తర్వాత బెయిల్‌పై విడుదలైన వైసీపీ సీనియర్ నేత, మాజీ మంత్రి అంబటి రాంబాబు ఆసక్తికర వ్యాఖ్యలు చేశారు. జైలు జీవితం తనలో మరింత పట్టుదలను నింపిందని, దాన్ని తాను శిక్షగా కాకుండా ఒక శిక్షణగా భావించానని అన్నారు.

- మిగతా 2లో...



## రాష్ట్రంలోని రైతు సోదరులకు శుభవార్త!

- రాష్ట్రవ్యాప్తంగా శనగల కొనుగోళ్ల ప్రారంభం
- 94,500 మెట్రిక్ టన్నుల శనగల సేకరణకు నిర్ణయం
- రైతు సేవా కేంద్రాల ద్వారా పారదర్శకంగా కొనుగోలు ప్రక్రియ
- కొనుగోలు చేసిన 15 రోజుల్లోనే రైతు ఖాతాల్లోకి నగదు జమ

- మిగతా 2లో...

## దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి

- దేశ వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపణ
- రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలన్న నిషికాంత్ దూబే
- ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని డిమాండ్

- మిగతా 2లో...



## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

- భారత్ ఒక గొప్ప సాంకేతిక పరివర్తన దశలో ఉందన్న సుందర్ పిచాయ్
- దేశ భవిష్యత్తును ఏఐ నిర్దేశించబోతోందని ఉద్ఘాటన
- ప్రధాని మోదీతో భేటీ, ఏఐపై సహకారానికి చర్చలు
- గూగుల్ జెమినైకి భారత్ అతిపెద్ద మార్కెట్లలో ఒకటి అని వెల్లడి
- అటల్ టింకరింగ్ ల్యాబ్స్‌తో కలిసి విద్యార్థులకు కోడింగ్, రోబోటిక్స్



పెన్ పవర్ డెస్క్:భారతదేశం ఒక గొప్ప సాంకేతిక పరివర్తనకు నాంది పలుకుతోందని, దేశ భవిష్యత్తును తీర్చిదిద్దడంలో ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ (ఏఐ) కీలక పాత్ర పోషించనుందని ఆల్ఫాబెట్, గూగుల్ సీఈఓ సుందర్ పిచాయ్ అన్నారు. ప్రస్తుత దశను పరివర్తన సమయంగా ఆయన అభివర్ణించారు. బుధవారం ఢిల్లీలో జరిగిన ఒక కార్యక్రమంలో ఆయన మాట్లాడుతూ, "ఇది టెక్నాలజీ, ఆవిష్కరణలు, మరియు ఏఐ విస్తృత వినియోగంతో నడిచే ఒక దశాబ్ద కాలపు మార్పుకు నాందిలా అనిపిస్తోంది" అని పేర్కొన్నారు. ఆర్టిఫిషియల్ ఇంటెలిజెన్స్ ద్వారా లబ్ధి పొందేందుకు భారతదేశం ప్రత్యేకమైన స్థితిలో ఉందని,

- మిగతా 2లో...

## ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది

- మదనపల్లిలో బాలికపై జరిగిన అఘాయిత్యంపై వైఎస్ షర్మిల తీవ్ర విచారం
- గంజాయి మత్తులోనే ఈ దారుణం జరిగిందని ఆరోపణ
- డ్రగ్స్‌ను అరికట్టడంలో కూటమి ప్రభుత్వం విఫలమైందని విమర్శ
- గంజాయిపై ఉక్కుపాదం మోపాలని సీఎం చంద్రబాబుకు డిమాండ్
- బాధిత కుటుంబాన్ని ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని విజ్ఞప్తి

- మిగతా 2లో...

పెన్ పవర్ డెస్క్:మదనపల్లెలో ఏడేళ్ల బాలికపై జరిగిన హత్యాచారం అత్యంత దారుణమని, గంజాయి మత్తులో ముక్కుపచ్చలారని పసిబిడ్డపై జరిగిన ఈ పైశాచిక ఘటన తనను తీవ్రంగా కలచివేసిందని ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల తెలిపారు. ఈ దారుణ ఘటన పట్ల కాంగ్రెస్ పార్టీ పక్షాన తీవ్ర విచారం వ్యక్తం చేస్తున్నామని, బాలిక కుటుంబ సభ్యులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నామని పేర్కొన్నారు. ఈ మేరకు ఆమె ఒక ప్రకటన విడుదల చేశారు. రాష్ట్రంలో మాదకద్రవ్యాలు ఏరులై పారుతున్నాయనడానికి మదనపల్లె



# చైనా రోబో డాగ్ కొని తామే అభివృద్ధి చేశామని ప్రచారం.. ఏఐ సదస్సులో యూనివర్సిటీ చీటింగ్

కేంద్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా నిర్వహిస్తున్న అంతర్జాతీయ స్థాయి 'ఏఐ ఇంపాక్ట్' సదస్సులో ఓ యూనివర్సిటీ నిర్వాకంతో కలకలం రేగింది. చైనాకు చెందిన రోబో డాగ్ ను తమ ఆవిష్కరణగా ప్రదర్శించడమే ఈ కలకలానికి కారణం. ఉత్తరప్రదేశ్ కు చెందిన గల్గోటియాస్ యూనివర్సిటీ ప్రతినిధులు ఈ నిర్వాకానికి పాల్పడ్డారు. సోషల్ మీడియాలో ఈ రోబోట్ వీడియోలు వైరల్ కాగా.. చైనాకు చెందిన రోబో డాగ్ ను పోలి ఉందని నెటిజన్లు గుర్తించడంతో యూనివర్సిటీ మోసం బయటపడింది. దీంతో యూనివర్సిటీపై కేంద్ర ప్రభుత్వం కఠిన చర్యలు తీసుకుంది. సదస్సు నుంచి ఆ విద్యాసంస్థను తక్షణమే గెంటివేసి, వారికి కేటాయించిన స్టాల్‌ను అధికారులు ఖాళీ చేయించారు.

**అసలేం జరిగిందంటే..**

గ్రేటర్ నోయిడాకు చెందిన గల్గోటియాస్ యూనివర్సిటీ ఏఐ సదస్సులో ఒక స్టాల్‌ను ఏర్పాటు చేసింది. తమ విశ్వవిద్యాలయంలోని 'సెంటర్ ఆఫ్ ఎక్సలెన్స్'లో 'హతీఅశీఅ' పేరుతో ఒక రోబోడాగ్‌ను స్వయంగా అభివృద్ధి చేశామని వర్సిటీ ప్రతినిధులు ప్రచారం చేశారు. దీనికి సంబంధించిన వీడియోలు సోషల్ మీడియాలో వైరల్ అయ్యాయి.

**మోసం బయటపడిందిలా..**

యూనివర్సిటీ ప్రదర్శించిన రోబోడాగ్ చైనాకు చెందిన రోబోటిక్ కంపెనీ 'యూనిట్రీ' అభివృద్ధి చేసిన '+శీ2' మోడల్‌ను పోలి ఉందని నెటిజన్లు గుర్తించారు. ఆన్‌లైన్ లో సుమారు రూ.2 లక్షల నుండి రూ.3 లక్షల ధరకు భారతీయులకూ ఈ రోబోడాగ్ అందుబాటులో ఉంది. దీంతో సదరు యూనివర్సిటీ మోసం బయటపడింది. విదేశీ టెక్నాలజీని కొనుగోలు చేసి, దానిని భారత్ ఆవిష్కరణగా ప్రచారం చేసుకోవడంపై నెటిజన్లు తీవ్రంగా విమర్శలు గుప్పించారు.

**యూనివర్సిటీ ఏమంటోందంటే..**

వివాదం ముదరడంతో యూనివర్సిటీ వివరణ ఇచ్చుకునే ప్రయత్నం చేసింది. తాము దానిని చైనా నుంచే కొనుగోలు చేశామని చెప్పింది. విద్యార్థుల పరిశోధనల కోసం ఒక సాధనంగా మాత్రమే వాడుతున్నామని పేర్కొంది. ఆ రోబో డాగ్ ను తామే అభివృద్ధి చేశామని ఎక్కడా ప్రచారం చేసుకోలేదని పేర్కొంది. అయితే, సోషల్ మీడియాలో ఉన్న వీడియోల్లో మాత్రం ఆ విద్యాసంస్థ ప్రతినిధులు ఇది తమ సొంత ఆవిష్కరణ అని స్పష్టంగా చెప్పడం గమనార్హం.

**కేంద్రం సీరియస్.. కఠిన చర్యలు**

అంతర్జాతీయ ప్రతినిధులు, టెక్ దిగ్గజాలు హాజరైన సదస్సులో ఇలాంటి తప్పుదారి పట్టించే చర్యలకు పాల్పడటంపై కేంద్ర ప్రభుత్వం ఆగ్రహం వ్యక్తం చేసింది. దేశ గౌరవానికి భంగం కలిగించేలా వ్యవహరించిన గల్గోటియాస్ యూనివర్సిటీ స్టాల్‌ను తొలగించి, సదస్సు నుంచి వారికి ఉద్వాసన పలికింది.

## ఎడిటర్ వ్యూ

### తొలి మహిళా కార్టూనిస్టు రాగతి పండరి

రాగతి పండరి పేరు చెబితే వెంటనే గుర్తుకు వచ్చేవి నవ్వు తెప్పించే కార్టూన్లే. ఆమె పేరు తెలియని సాహిత్య అభిమానులు ఉండరంటే అతిశయోక్తి కాదేమో. వ్యంగ్య చిత్రాలతో నవ్వించాలనే లక్ష్యంతో అన్ని అడ్డంకులను అధిగమించి జీవిత ఆశయం నెరవేరుకున్న అపురూప కళాకారిణి. సామాజిక అంశాలను ప్రతిబింబించే కార్టూన్లు గీస్తూ మన్ననలు, పురస్కారాలూ అందుకున్న కార్టూనిస్టు రాగతి పండరి. విధి వంచితయై, నాలుగ డుగులు వేసి చుట్టూ ఉన్న ప్రపం చంలో స్వేచ్ఛగా తిరిగే భాగ్యానికి నోచుకోకపోయినా అన్నింటిని అవగాహన చేసుకొని హాస్యంలో రంగరించి లక్ష్యాన్ని చేరుకున్న ఘనత, అసమాన ప్రతిభ ఆమెకే సొంతం.రాగతి పండరి (జూలై 22, 1965 - 19 ఫిబ్రవరి, 2015) తెలుగు వ్యం గ్య చిత్రకారులలో రాశి లోనూ, వాసి లోనూ సమానమైన కీర్తి ప్రతిష్ఠలను ఆర్జించుకున్న ఏకైక మహిళా కార్టూనిస్టు. అంతే కాదు, అనతి కాలంలోనే తెలుగు వ్యంగ్య చిత్ర ఖుళా రంగంలో ఎనలేని పేరు తెచ్చుకుని, ఆ రంగంలో అగ్రగణ్యు లైన బాపు, జయదేవ్ ల సరసన నిలబడ గలిగిన స్థాయి చేరుకున్న గొప్పతనం ఆమెది. ఆ గొప్పతనం వెనక అకుంఠిత దీక్ష, అంకిత భావంతో కృషి, వ్యంగ్య చిత్ర కళ మీద ఎనలేని ప్రేమ, నిరంతర పరిశ్రమ ఉన్నాయి. దురదృష్ట వశాత్తూ, ఆమెకు చిన్నతంలో వచ్చిన పోలియో మూలంగా శారీరకంగా బలహీనురాలైనా, ఆ బలహీనతను అధిగమించి, మానసిక ఒత్తిడిని అతిక్రమించి, తనకు ఇష్టమైన కళకే అంకితమై, కార్టూన్లు గీసి అందరి మన్ననలు పొందారు. ఆమె కార్టూనులో ఏ మూల వెదికినా తేట తెలుగు దనమే, ఏ చోట స్పృశించినా తేనెల తెలుగు మాటలే దర్శనం ఇస్తాయి. పండగలు, పబ్బా లు, అల్లుళ్ళు, ఆడ పడుచులు, దొంగలు, పోలీసులు, ఆఫీసులు, పార్కులూ, ఆమె తాకని విషయం లేదు, లాగని తీగ లేదు, నడవని డొంక లేదు. తెలుగు వ్యంగ్య చిత్ర రంగంలో అనేక వ్యంగ్యచిత్ర ధారా వాహికలు వార పత్రికలలో నిర్వ హించిన ఘనత ఆమెదే. పన్నెండు వేలకు పైగా కార్టూన్లు వేసిన ఏకైక మహిళగా ఆమె గుర్తింపు పొందారు. రాగతి పండరి 1965 సంవత్సరం జూలై 22న విశాఖ పట్టణంలో రాగతి గోవిందరావు, శాంతకుమారి దంపతులకు జన్మించారు. చదువు ఇంటి వద్దనే కొనసాగింది. అతి చిన్న వయసులోనే పోలియో వచ్చి, శారీరక లోపం ఏర్పడినా, పట్టు దల, ధైర్యం కలిగి జీవితాన్ని ఆత్మ విశ్వాసంతో, కఠోర పరిశ్రమతో ఎదుర్కొని, కార్టూన్ రంగంలో అగ్ర గణ్యుల సరసన చేరారు. ఆమె తన వ్యంగ్య చిత్ర ప్రస్థానాన్ని 1973లో తన 8వ ఏటనే మొదలు పెట్టారు. బాల్యంలోనే వ్యంగ్య చిత్రాలు ప్రచురణ ప్రారంభ మయ్యింది. 1980-1990 దశకాల మధ్య కొన్ని వేల వ్యంగ్య చిత్రాలను శరపరంపరగా చిత్రించారు. పాఠకుల మనసులను దోచుకున్నారు. అన్ని ప్రముఖ వార, మాస పత్రికలలో ఈమె కార్టూన్లు ప్రచురించ బడ్డా యి. పండుగల సందర్భాలలో పత్రికల సంపాదకులు ఆమె కార్టూన్లను కోరుకుని, అడిగి తెప్పించుకుని తమతమ పత్రికలలో ప్రచురించేవారు. రాగతి పండరి ఆలోచన వచ్చిందే తడవుగా కాగితంపై పెన్సిల్‌తో గీతలు కూడా గీసు కోకుండా నేరుగా స్కెచ్‌పెన్నుతోనే కార్టూన్ వేసేవారు. ఆ క్రమంలో ఐదు పది నిమిషాల స్వల్ప వ్యవధిలోనే కార్టూన్ గీసే విభిన్నమైన శైలి ఆమెది. జయదేవ్ గురువుగా భావించి ఆయన శైలిలో కొద్దిరోజుల పాటు కార్టూన్లు వేసినా, వేగంగా తనదంటూ ఓ ప్రత్యేకమైన శైలిని ఏర్పరుచుకుని ఆమె గీత చూడగానే గుర్తుపట్టేలా శైలిని ఏర్పరుచుకున్నారు. రాగతి పండరి కార్టూన్లలో ఆడవారిని గయ్యాళి భార్య గానో, అత్త గానో మాత్రమే కాకుండా, అనేక ఇతర పాత్రలను, సృష్టించి, చూపించారు. కుదురైన చక్కటి చిత్రీకరణ, గుండ్రటి చేతివ్రాత, తేట తెలుగులో సంభాషణలు ఆమె వ్యంగ్య చిత్రాల ప్రత్యేకత. తెలుగు వ్యంగ్య చిత్రరంగంలో అనేక వ్యంగ్య చిత్ర ధారావాహికలు వార పత్రికల లో నిర్వహించిన ఘనత ఆమెది. సమకాలీన వ్యంగ్య చిత్రాకారు లలో, వార్తా పత్రికలలో పనిచేస్తూ ఉన్న కార్టూనిస్ట్‌లను మినహాయిస్తే, రాజకీయ వ్యంగ్య చిత్రాలు వేసే ఏకైక ఫ్రీలాన్స్ కార్టూనిస్టు ఆమె. 'రాజకీయ చెదరంగం' అన్న పేరుతో ఒక దశాబ్దం పైగా రాజకీయ వ్యంగ్య చిత్రాలను ఆంధ్రభూమి వారపత్రికలో ప్రచురించబడటం తనకెంతో ఆనందం కలిగించిందని ఆమె చెపుతుండే వారు. ఆమె వ్యంగ్య చిత్రాలు హాస్యం ప్రధానం గా, ఆకర్షణీయంగా ఉండి, మానవ ప్రవృత్తిలో ఉన్న ద్వంద్వ అలోచానా విధానం, సాఘిక దురాచారాల పట్ల విమర్శల తో కూడి పాఠకులను నవ్వులలో ముంచెత్తటమే కాకుం డా, ఆలోచించటానికి కూడా ఉద్యు క్తులను చేస్తాయి.2001 సంవత్సరం ఉగాది పురస్కారం ఆంధ్ర ప్రదేశ్ అప్పటి గవర్నర్ సి.రంగరాజన్ చేతుల మీదుగా అందుకున్నారు. రాగతి పండరి కార్టూన్ సామ్రా జ్యాన్ని మొత్తం తన కైవసం చేసుకు న్న ఏకైక మహిళ కార్టూనిస్టుగా పేరు ప్రఖ్యాతుల నార్జించారని ఆమె గురు తుల్యులు కార్టూనిస్టు జయ దేవ్, వ్యాఖ్యానించారు. కాలక్రమే ణా, తనకంటూ స్వంత శైలి ఏర్పరుచుకుని, చాలామంది మగ తెలుగు కార్టూనిస్టులు, వృత్తి పరంగా అసూయ పడేలా దూసుకు వచ్చిన ఒకే ఒక మహిళా కార్టూని స్టుగా కార్టూనిస్టు రామకృష్ణ అభివ ర్ణించారు. కార్టూన్ల సాధనలో మొదట్లో తాను గీసిన చిత్రాలను చెన్నైలో నివసించే కార్టూనిస్టు జయదేవ్‌కు పండరి పంపితే మెచ్చు కోవడమే కాకుండా, ఆయన జవాబు రాస్తూ, కార్టూన్లను అవసరమైన సలహాలు, సూచనలు చేశారు. స్వయంగా విశాఖపట్నం వచ్చి తన శిష్యురాలిని అభినందిం చారు.. బాపు అంతటి గొప్ప చిత్రకారుడు రచన మాస పత్రికలో 2005లో ప్రచురించిన వినాయక చవితి కార్టూన్ మెచ్చుకొంటూ లేఖ రాసి, పండరి కార్టూన్‌కు బాపు బొమ్మ గీయడం విశేషం. 2015 ఫిబ్రవరి 19 న విశాఖ పట్టణంలో ఊపిరి తిత్తులకు సంబంధించిన వ్యాధితో కన్ను మూశారు. ఆమె కోరిక ప్రకారం కుటుంబ సభ్యులు ఆమె అవయ వాలను సావిత్రిబాయి పూలే మెమోరియల్ ట్రస్ట్ ద్వారా దానం చేశారు.

# ఆ ఒక్కటి తప్పు... జైలు జీవితం బాగా ఎంజాయ్ చేశాను

- మొదటి పేజి తరువాయి

అయితే, ఈ సమయంలో తాను ఎదుర్కొన్న ఏకైక ఇబ్బంది బాత్రూంలో జారిపడటమేనని, అది మినహా జైలు జీవితాన్ని పూర్తిగా ఎంజాయ్ చేశానని వ్యాఖ్యానించారు. జైలు నుంచి బయటకు వచ్చిన వెంటనే మీడియాతో మాట్లాడిన ఆయన, కూటమి ప్రభుత్వంపై తన పోరాటం ఇకపై రెట్టింపు ఉత్సాహంతో కొనసాగుతుందని స్పష్టం చేశారు.

"నన్ను 18 రోజులు జైల్లో పెడితే భయపడతానని చంద్రబాబు, లోకేశ్ అనుకున్నారేమో. కానీ, ఈ అంబటి రాంబాబు ఎవరికీ భయపడే ప్రశ్నే ఉద్భవించదు. చంద్రబాబు ప్రభుత్వం వచ్చినప్పుడే జైల్లో ఉండటానికి సిద్ధపడ్డాను. నన్ను జైల్లో పెట్టాలని వారు ఎప్పటినుంచో ప్రయత్నిస్తున్నారు, ఇప్పుడు అవకాశం దొరికింది, లోపల పెట్టారు. కానీ కాలం మళ్లీ తిరిగొస్తుంది. వారు చేసిన పాపానికి మూల్యం చెల్లించక తప్పదు" అని అంబటి హెచ్చరించారు. జైలు తనలో మరింత కసిని, పట్టుదలను పెంచిందని, ఒక్క అడుగు కూడా వెనక్కి వేసే ప్రసక్తే లేదని తేల్చిచెప్పారు.

**దాడి వెనుక చంద్రబాబు, లోకేశ్**

తన ఇంటిపై జరిగిన దాడి ఘటనను పూర్తిగా చంద్రబాబు, లోకేశ్ పర్యవేక్షించారని అంబటి రాంబాబు తీవ్ర ఆరోపణలు చేశారు. "సుమారు ఏడు గంటల పాటు నా ఇంటిపై దుండగులు దాడి చేస్తుంటే పోలీసులు అక్కడే ఉన్నారు. వారి సమక్షంలో, వారి రక్షణలోనే ఈ దాడి జరిగింది. నన్ను రక్షించాల్సిన పోలీసులే 'సార్, మీరు గోడ దూకి పారిపోండి' అని చెప్పారంటే పరిస్థితి అర్థం చేసుకోవచ్చు. ఇది ఆటవిక రాజ్యం కాదా?" అని ఆయన ప్రశ్నించారు. దాడి చేసిన వారికి వెంటనే బెయిల్ వచ్చిందని, బాధితుడినైన తనకు మాత్రం 18 రోజుల తర్వాత బెయిల్ లభించిందని అన్నారు. తన భార్యాబిడ్డలను, మనవళ్లను భయభ్రాంతులకు గురిచేశారని, తనను చంపడానికి కూడా ప్రయత్నించారని ఆరోపించారు.

**జైల్లో సాధారణ ఖైదీగానే..**

జైల్లో అధికారులు నిబంధనల ప్రకారమే వ్యవహరించారని, తాను ప్రత్యేక సౌకర్యాలు ఏవీ కోరలేదని అంబటి తెలిపారు. "జైల్లో పెట్టే ఆహారమే తిన్నాను. అది నాకు నచ్చలేదు. కానీ కలకాలం తినను కదా? బయటి భోజనం కోసం కోర్టు అనుమతి ఇవ్వలేదు. అందుకే లోపలి భోజనమే చేశాను. అందుకే కొంచెం చిక్కినట్టు ఉన్నా, ఆరోగ్యంగానే ఉన్నాను. ఎలాంటి ఇబ్బంది లేదు" అని వివరించారు.జగన్ నాయకత్వంలోనే తన రాజకీయ ప్ర స్థానం కొనసాగుతుందని, ప్రాణం ఉన్నంతవరకు ఆయన వెంటే నడుస్తానని అంబటి రాం బాబు పునరుద్ఘాటించారు. ఎన్ని కుట్రలు, కుతంత్రాలు పన్నినా, ఎన్ని కేసులు పెట్టినా, ఎన్నిసార్లు జైల్లో పెట్టినా తాను వెనకడుగు వేయనని, ప్రజాస్వామ్యబద్ధంగా ఈ కూటమి ప్రభుత్వాన్ని కూల్చేంతవరకు తన పోరాటం ఆగదని ప్రకటించారు. రాష్ట్రంలో జరిగిన పరి ణామాలపై తనకు పూర్తి సమాచారం లేదని, అన్ని విషయాలు తెలుసుకుని గుంటూరులో రేపు విలేకరుల సమావేశంలో సమగ్రంగా మాట్లాడతానని ఆయన వెల్లడించారు.

## నేను భారత్‌కు వస్తానో, రానో తెలియదు.. ఎందుకంటే!

- మొదటి పేజి తరువాయి

హైకోర్టుకు తెలియజేశారు. తాను భారత్‌కు ఎప్పుడు తిరిగి వస్తానో తెలియదని అన్నారు. తాను బ్రిటన్ దాటి రాకుండా చట్టపరమైన ఆంక్షలు ఉన్నాయని, అందుకే ఎప్పుడు తిరిగి వచ్చేది చెప్పలేనని తెలిపారు.ఈ మేరకు విజయ్ మాల్యా తరపు న్యాయవాది అమిత్ దేశాయ్ బాంబే కోర్టులో ఒక స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. మాల్యా దగ్గర యాక్టివ్ ఇండియన్ పాస్‌పోర్టు లేదని, అదేవిధంగా దేశం దాటి వెళ్లకుండా ఇంగ్లండ్, వేల్స్ కోర్టుల ఆంక్షలు ఉన్నాయని కోర్టుకు సమర్పించిన స్టేట్‌మెంట్‌లో పేర్కొన్నారు.బాంబే హైకోర్టు చీఫ్ జస్టిస్ చంద్రశేఖర్, జస్టిస్ గౌతమ్ అంఖద్‌లతో కూడిన ధర్మాసనం గత వారం విజయ్ మాల్యా పిటిషన్‌పై విచారణ జరపడానికి నిరాకరించింది. తనను పరారీలో ఉన్న ఆర్థిక నేరగాడిగా ప్రకటించడాన్ని ఆయన కోర్టులో సవాల్ చేశారు. అయితే మాల్యా భారత్‌కు రాకుండా ఈ పిటిషన్‌పై విచారణ జరపలేమని స్పష్టం చేసింది. మాల్యాకు భారత్‌కు తిరిగొచ్చే ఉద్దేశం ఉందా, లేదా? అని ప్రశ్నించింది.ఈ నేపథ్యంలో మాల్యా తన తరపు న్యాయవాది ద్వారా బాంబే హైకోర్టులో తాజా స్టేట్‌మెంట్‌ను సమర్పించారు. ఈ పిటిషన్ విచారణ జరిపేందుకు ఆయన ప్రత్యక్షంగా కోర్టుకు హాజరు కావాల్సిన అవసరం లేదంటూ అమిత్ దేశాయ్ కోర్టులో వాదనలు వినిపించారు.

# రాష్ట్రంలోని రైతు సోదరులకు శుభవార్త!

ఆంధ్రప్రదేశ్‌లోని శనగ రైతులకు రాష్ట్ర ప్రభుత్వం శుభవార్త చెప్పింది. రైతులకు గిట్టుబాటు ధర కల్పించడమే లక్ష్యంగా 2025-26 రబీ సీజన్‌కు సంబంధించి శనగల కొనుగోలు ప్రక్రియను నేటి నుంచే రాష్ట్రవ్యాప్తంగా ప్రారంభిస్తున్నట్లు వ్యవసాయ శాఖ మంత్రి కింజరాపు అచ్చెన్నాయుడు ప్రకటించారు. కేంద్ర ప్రభుత్వ ధరల మద్దతు పథకం కింద మొత్తం 94,500 మెట్రిక్ టన్నుల శనగలను సేకరించాలని నిర్ణయించినట్లు ఆయన తెలిపారు. ఈ మేరకు కేంద్ర వ్యవసాయ, రైతుల సంక్షేమ మంత్రిత్వ శాఖ నుంచి ఆదేశాలు అందాయని, నాఫెడ్, ఎన్‌సీసీఎఫ్ సంస్థల ద్వారా ఈ కొనుగోళు జరుగుతాయని వివరించారు.కొనుగోళ్ల ప్రక్రియను వేగవంతం చేసేందుకు అన్ని జిల్లాల్లో సీఎం యాప్ ద్వారా పర్యవేక్షణ ఉంటుందని మంత్రి అచ్చెన్నాయుడు స్పష్టం చేశారు. ప్రతి జిల్లాలో జాయింట్ కలెక్టర్ అధ్యక్షతన ఏర్పాటైన జిల్లా స్థాయి పర్యవేక్షణ కమిటీలు ఈ సేకరణను పర్యవేక్షిస్తాయని తెలిపారు. వ్యవసాయ, ఉద్యానవన, మార్కెటింగ్, ఏపీ మార్క్‌ఫెడ్ వంటి అన్ని శాఖల సమన్వయంతో నేరుగా రైతు సేవా కేంద్రాల్లోనే కొనుగోళ్లను నిర్వహిస్తున్నట్లు చెప్పారు. ప్రక్రియలో పూర్తి పారదర్శకత కోసం ప్రాథమిక వ్యవసాయ సహకార సంఘాలు, రైతు ఉత్పత్తిదారుల సంఘాలు, స్వయం సహాయక సంఘాలను కూడా భాగస్వామ్యం చేస్తున్నట్లు ఆయన పేర్కొన్నారు.ఈ సీజన్‌లో రాష్ట్రవ్యాప్తంగా సుమారు 3.25 లక్షల హెక్టార్లలో శనగ పంట సాగు చేయగా, దాదాపు 3.77 లక్షల మెట్రిక్ టన్నుల దిగుబడి వస్తుందని అంచనా వేస్తున్నట్లు మంత్రి తెలిపారు. రైతులు తమ పంటను విక్రయించేందుకు సమీపంలోని రైతు సేవా కేంద్రాల్లో నమోదు చేసుకోవాలని సూచించారు. పంట కొనుగోలు చేసిన 15 రోజుల లోపే డబ్బులు నేరుగా రైతుల బ్యాంకు ఖాతాల్లో జమ అయ్యేలా పటిష్ట చర్యలు తీసుకుంటున్నామని హామీ ఇచ్చారు. రైతుల సంక్షేమానికి తమ కూటమి ప్రభుత్వం ఎల్లప్పుడూ కట్టుబడి ఉంటుందని అచ్చెన్నాయుడు పునరుద్ఘాటించారు.

# మంత్రి కాన్వాయ్‌పై దాడి... బాల్క సుమన్ అరెస్టు

- మొదటి పేజి తరువాయి

సుమన్‌ను అరెస్టు చేసే సమయంలో కార్యకర్తలు అడ్డుకునే ప్రయత్నం చేయగా, పోలీసులు వారిపై లాఠీఛార్జ్ చేసి చెదరగొట్టారు.క్యాతనపల్లిలోని ఆయన నివాసంలో బాల్క సుమన్‌ను అరెస్టు చేసిన పోలీసులు మంచిర్యాల ఆసుపత్రికి తరలించారు. వైద్య పరీక్షల అనంతరం రామగుండం తరలించనున్నారు. వివేక్ కాన్వాయ్‌పై దాడికి సంబంధించి రామకృష్ణాపురం పోలీస్ స్టేషన్‌లో కేసు నమోదైంది. ఏ1గా బాల్క సుమన్, ఏ2గా మూల రాజిరెడ్డి పేర్లను పేర్కొన్నారు. మంచిర్యాల జిల్లా క్యాతనపల్లి మున్సిపాలిటీలో బీఆర్ఎస్ పార్టీకి మెజారిటీ స్థానాలు వచ్చాయి. అయితే కుట్రపూరితంగా మున్సిపాలిటీని చేజిక్కించుకోవాలని మంత్రి వివేక్ ప్రయత్నిస్తున్నారని బీఆర్ఎస్ ఆరోపిస్తోంది. ఈ క్రమంలో ఈరోజు బీఆర్ఎస్, సీపీఐ పార్టీలు కలిసి క్యాతనపల్లి బంద్ కు పిలుపునిచ్చాయి.

## కల్తీ నెయ్యి అంశంపై చర్చకు సిద్ధం... ఆధారాలు ఉంటే అసెంబ్లీలో చర్చకు రండి

- మొదటి పేజి తరువాయి

అది నెయ్యి కాదు, రసాయనాల మిశ్రమమని సిట్ రిపోర్ట్ తేల్చిందని తెలిపారు. చర్చకు సిద్ధమని సభలోనే మంత్రి అచ్చెన్నాయుడు ప్రకటించారని గుర్తుచేశారు.దేవుడంటే వైసీపీ సభ్యులకు భక్తిభావం లేదని... పాల సేకరణ కూడా లేని సంస్థకు నెయ్యి సరఫరా కాంట్రాక్టును ఇచ్చారని అనిత మండిపడ్డారు. ఆ నెయ్యిలో ఎలాంటి రసాయనాలు కలిపారో కూడా సభలో చర్చిద్దామని అన్నారు. గతంలో పింక్ డైమండ్ పేరుతో సభా సమయాన్ని వృథా చేశారని... అధికారుల విచారణలో అసలు పింక్ డైమండే లేదని తేలిందని చెప్పారు. వేంకటేశ్వరస్వామితో పెట్టుకోవద్దని హెచ్చరించారు. సాక్షి పేపర్ రాసే విషయాలనే వైసీపీ నేతలు మాట్లాడుతుంటారని అనిత దుయ్యబట్టారు. వైసీపీ హయాంలో యాడ్స్ రూపంలో సాక్షికి రూ. 600 కోట్ల ప్రజాధనాన్ని చెల్లించారని విమర్శించారు. మదనపల్లి చిన్నారి హత్య కేసు నిందితుడు కులవర్ధన్ ఆత్మహత్య చేసుకున్నాడని... తప్పు చేశాడు కాబట్టే మనస్తాపంతో ఆత్మహత్య చేసుకున్నాడని అన్నారు.

# ముక్కుపచ్చలారని పసిబిడ్డపై గంజాయి మత్తులో జరిగిన పైశాచికం ఇది

- మొదటి పేజి తరువాయి

ఘటనే నిదర్శనమని షర్మిల ఆరోపించారు. డ్రగ్స్, గంజాయిపై డేగ కన్ను పెట్టామని, ఉక్కుపాదం మోపుతామని కూటమి ప్రభుత్వం చెప్పుకోవడమంతా ఆర్భాటమేనని విమర్శించారు. మాదకద్రవ్యాల నిర్మూలనపై ప్రభుత్వం చేస్తున్న ప్రచారమంతా తూతూ మంత్రంగానే మిగిలిపోయిందని ఆమె దుయ్యబట్టారు. ప్రభుత్వ వైఫల్యం కారణంగానే ఇలాంటి దారుణాలు జరుగుతున్నాయని విమర్శించారు.బాధిత బాలిక కుటుంబాన్ని కూటమి ప్రభుత్వం అన్ని విధాలుగా ఆదుకోవాలని షర్మిల డిమాండ్ చేశారు. భవిష్యత్తులో ఇలాంటి పైశాచిక ఘటనలు పునరావృతం కాకుండా ప్రభుత్వం తక్షణమే కఠిన చర్యలు చేపట్టాలని కోరారు.

ముఖ్యమంత్రి చంద్రబాబు ఈ విషయంలో వ్యక్తిగతంగా దృష్టి సారించాలని, గంజాయి, డ్రగ్స్ సరఫరాపై ఉక్కుపాదం మోపడంతో పాటు నిరంతరం నిఘా వ్యవస్థను పటిష్ఠం చేయాలని ఆమె విజ్ఞప్తి చేశారు. మాదకద్రవ్యాల మహమ్మారి నుంచి రాష్ట్రాన్ని కాపాడటంలో ప్రభుత్వం చిత్తశుద్ధితో వ్యవహరించాలని షర్మిల స్పష్టం చేశారు.

# మేం కూడా లడ్డూపై చర్చిద్దామనే కోరుతున్నాం

ముఖ్యమంత్రి చంద్రబాబు, కూటమి ప్రభుత్వంపై ఆంధ్రప్రదేశ్ శాసనమండలిలో విపక్షనేత బొత్స సత్యనారాయణ తీవ్ర విమర్శలు గుప్పించారు. మండలి మీడియా పాయింట్‌లో ఆయన మాట్లాడుతూ... తిరుమల లడ్డూ తయారీకి వాడిన నెయ్యిలో జంతువుల కొవ్వు కలిసిందని అసత్య ప్రచారం చేస్తున్నారని, సీబీఐ దర్యాప్తులో ఎలాంటి కొవ్వు లేదని తేలిందని ఆయన అన్నారు."ఇందాపూర్ ద్వారా దోచుకోవాలనేది చంద్రబాబు దుర్బుద్ధి. హోంమంత్రి వచ్చి ఏదేదో మాట్లాడుతున్నారు. మేం కూడా వాస్తవాలు తేల్చాలనే తిరుమల లడ్డూపై మండలిలో చర్చిద్దామని కోరుతున్నాం. ఇందాపూర్‌తో హెరిటేజ్ సంస్థ చీకటి ఒప్పందం చేసుకుంది. సభలో బడ్జెట్‌తో పాటు ఇందాపూర్, హెరిటేజ్‌పై చర్చించాల్సిందే" అని బొత్స అన్నారు.తాము చెబుతున్న దాంట్లో అవాస్తవాలు ఉంటే వాస్తవాలను తేల్చడానికి చర్చకు రావాలని బొత్స సవాల్ విసిరారు. ఆధారాలతో సహా తాము నిరూపిస్తామని చెప్పారు. రూ.320కి కొనుగోలు చేసే నెయ్యిని రూ.700కి పెంచడం వెనుక ఉన్న కారణం ఏమిటో చెప్పాలని డిమాండ్ చేశారు. చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ కు చిత్తశుద్ధి ఉంటే చర్చకు రావాలని అన్నారు. వీళ్లు చేస్తున్న దోపిడీని బీజేపీ నేతలు సమర్థిస్తారా? అని ప్రశ్నించారు. కూటమి ప్రభుత్వానికి అధికారంలో ఉండే నైతికత లేదని అన్నారు. గతంలో తిరుమల లడ్డూ ఇస్తే భక్తులు కళ్లకు అద్దుకుని తినేవారని, ఇప్పుడు లడ్డూ ఇస్తే పరిశీలించి చూసి తింటున్నారని బొత్స చెప్పారు. మంత్రి నారా లోకేశ్ తెలిసీ తెలియక మాట్లాడుతున్నారని విమర్శించారు. తాము పట్టుకోల్పోయామనే భావనలో ఆయన ఉంటే ఉండనివ్వాలని... తమకు ఎలాంటి నష్టం లేదని అన్నారు.

# దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి

లోక్ సభలో ప్రతిపక్ష నేత, కాంగ్రెస్ అగ్ర నాయకుడు రాహుల్ గాంధీపై కేంద్ర పార్లమెంటరీ వ్యవహారాల శాఖ మంత్రి కిరణ్ రిజిజు సంచలన వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీ భారత వ్యతిరేక శక్తులతో సంబంధాలు పెట్టుకున్నారని ఆరోపించారు. దేశ భద్రతకు రాహుల్ అత్యంత ప్రమాదకరమైన వ్యక్తి అని మండిపడ్డారు. దేశీయంగా, విదేశీ పర్యటనల్లో రాహుల్ నక్సలైట్లు, తీవ్రవాదులు, జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక భావజాలం ఉన్న వ్యక్తులతో సమావేశాలు జరుపుతున్నారని ఆరోపించారు. బీజేపీ ఎంపీ నిషికాంత్ దూబే కూడా రాహుల్ గాంధీపై తీవ్ర వ్యాఖ్యలు చేశారు. రాహుల్ గాంధీపై అనర్హత వేటు వేయాలని కోరుతూ లోక్ సభలో మోషన్ ప్రవేశపెట్టారు. జార్జ్ సోరోస్ వంటి దేశ వ్యతిరేక శక్తుల సాయంతో తప్పుడు సమాచారాన్ని వ్యాప్తి చేస్తూ, దేశాన్ని తప్పుదోవ పట్టిస్తున్నారని మండిపడ్డారు. రాహుల్ లోక్ సభ సభ్యత్వాన్ని రద్దు చేయాలని, ఎన్నికల్లో పోటీ చేయకుండా ఆయనపై జీవితకాల నిషేధం విధించాలని కోరారు.

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

- మొదటి పేజి తరువాయి

అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు.

భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళు తున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## భారత్‌కు ఇది చరిత్రాత్మక సమయం

- మొదటి పేజి తరువాయి

అయితే ఈ అవకాశంతో పాటు గొప్ప బాధ్యత కూడా ఉంటుందని సుందర్ పిచాయ్ నొక్కిచెప్పారు. ఏఐ పరిశోధనలలో బలమైన పెట్టుబడులు పెట్టాలని, దాని వినియోగాన్ని అన్ని రంగాలకు విస్తరించాలని ఆయన సూచించారు. సమాజంలోని ప్రతి ఒక్కరికీ, ఆర్థిక వ్యవస్థలోని ప్రతి విభాగానికి ఏఐ ప్రయోజనాలు చేరేలా పునాది స్థాయి నిర్మాణం జరగాల్సిన ఆవశ్యకతను ఆయన వివరించారు. గత కొన్నేళ్లుగా భారత్ డిజిటల్ రంగంలో అద్భుతమైన పురోగతి సాధించిందని పిచాయ్ ప్రశంసించారు. "భారతీయ వినియోగదారులు వాయిస్ ఆధారిత, ఇమేజ్ ఆధారిత సెర్చ్‌లను ప్రపంచంలోనే అత్యధికంగా స్వీకరిస్తున్నారు. ఇది దేశ ప్రజలు కొత్త టెక్నాలజీలను ఎంత వేగంగా అందిపుచ్చుకుంటున్నారో చూపిస్తోంది," అని ఆయన తెలిపారు. గూగుల్ ఏఐ టూల్ 'జెమినై'కి భారతదేశం అతిపెద్ద మార్కెట్లలో ఒకటిగా నిలవడం, ఇక్కడి వినియోగదారులలో ఏఐ పట్ల పెరుగుతున్న ఆసక్తిని ప్రతిబింబిస్తోందని అన్నారు. ఈ పర్యటనలో భాగంగా, సుందర్ పిచాయ్ ప్రధాని నరేంద్ర మోదీతో ప్రత్యేకంగా సమావేశమయ్యారు. ఏఐ రంగంలో భారత్ సాధిస్తున్న పురోగతి, దేశంలోని ప్రతిభావంతులైన విద్యార్థులు, నిపుణులతో గూగుల్ ఎలా కలిసి పనిచేయగలదనే అంశాలపై వారు చర్చించారు. ఈ భేటీపై ప్రధాని మోదీ స్పందిస్తూ, ఏఐ రంగంలో ప్రభుత్వం, గూగుల్ మధ్య సహకారాన్ని మరింతగా పెంచుకునే అవకాశాలపై పిచాయ్‌తో ఫలవంతమైన చర్చలు జరిపినట్లు తెలిపారు.

భవిష్యత్ సాంకేతిక ప్రపంచానికి విద్యార్థులను సిద్ధం చేయాల్సిన అవసరాన్ని కూడా పిచాయ్ ప్రస్తావించారు. పాఠశాల విద్యార్థులలో చిన్న వయసు నుంచే ఆవిష్కరణ, సృజనాత్మకత, సమస్య పరిష్కార నైపుణ్యాలను పెంపొందించే లక్ష్యంతో 'అటల్ టింకరింగ్ ల్యాబ్స్'తో కలిసి గూగుల్ పనిచేస్తోందని, తరగతి గదుల్లోకి రోబోటిక్స్, కోడింగ్‌ను తీసుకువెళు తున్నామని వివరించారు. సరైన పెట్టుబడులు, విధానాలు అమలు చేస్తే, భారతదేశ సమగ్ర అభివృద్ధికి, దీర్ఘకాలిక పరివర్తనకు ఏఐ ఒక శక్తివంతమైన సాధనంగా మారుతుందని ఆయన ఆశాభావం వ్యక్తం చేశారు.

## నిడుమోలు లో వాహనాల తనిఖీ - ఎస్సై సురేష్ కఠిన చర్యలు

మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 17:
వాహనాలను తనిఖీ చేస్తున్న కూచిపూడి ఎస్సై సురేష్
కూచిపూడి ఎస్సై సురేష్ మంగళవారం సాయంత్రం కూచిపూడి ప్రధాన సెంటర్లో వాహనాలను ఆకస్మిక తనిఖీ నిర్వహించారు.రాకపోకలు కొనసాగిస్తున్న వాహనాలను తనిఖీ చేయడంతో పాటు సంబంధించిన రికార్డులను పరిశీలించి ఆయా వాహనాలపై చలానా బకాయిలు ఉన్నది లేనిది పరిశీలిస్తున్నారు. వాహనాలపై గతంలో ఫైన్ ఇదించి ఉంటే పోలీసులు విధించిన ఫైన్ చెల్లించినది లేనిది పరిశీలించి తిరిగి వారి నుండి పైన కట్టిస్తున్నారు. అంతేకాకుండా వాహనదారులకు తీసుకోవాల్సిన జాగ్రత్తలు వివరిస్తూ అతివేగం ప్రమాదమని నిబంధనల మేరకు వాహనాలు నడపాలని సూచిస్తున్నారు



పెన్ పవర్
సెంట్రల్ ఆంధ్ర
కృష్ణా జిల్లా । ఎన్.టి.ఆర్. జిల్లా । గుంటూరు జిల్లా । పల్నాడు జిల్లా । బాపట్ల జిల్లా

## నిరుపేద విద్యార్థులకు ప్రైవేట్ పాఠశాలల్లో ఉచిత విద్య- ఎంఈఓ-2 రవికుమార్

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి18:కారంపూడి మండలములోని ప్రైవేట్ కార్పొరేట్ పాఠశాలల్లో పైసా ఖర్చు లేకుండా ఉచిత విద్యఅభ్యసించే అవకాశాన్ని నిరుపేద విద్యార్థుల కు ప్రభుత్వం కల్పిస్తోందని మండల విద్యాశాఖ అధికారి-2 రవి కుమార్ అన్నారు. బుధవారం స్థానిక విలేకరులతో ఆయన మాట్లాడు తూ విద్యాహక్కు చట్టం 2009 అనుసరించి ప్రైవేటు విద్యాసంస్థల్లో ఒకటవ తరగతిలో 25 శాతం సీట్లు పేదలకు కేటాయిస్తున్నారని తెలిపారు. 2026-27 విద్యా సంవత్సరానికి సంబంధించి ప్రవేశాల నోటిఫికేషన్ విడుదలైందని, లాటరీ ద్వారా విద్యార్థులను ఎంపిక చేయడం జరుగుతుందన్నారు. అనాథలు, హెచ్ఐవి బాధిత చిన్నారులకు ,ఎస్సీలకు, ఎస్టీలకు , బిసి మైనారిటీ ఇతరులకు సీట్లు కేటాయిస్తారని, సీబీఎస్ఈ ప్రవేశాలకు 2020జూన్ 2 నుంచి 2021 మార్చి 31వ తేదీ లోపు జన్మించి ఉండాలని, స్టేట్ సిలబస్ పాఠశాలల్లో ప్రవేశాలకు 2020 జూన్ 2 నుంచి 2021మే 31వ తేదీ మధ్య జన్మించిన వారు అర్హులని తెలిపారు. చిరునామా ధృవీకరణకు ఆధార్, ఓటర్ ఐడి, రేషన్ కార్డు, ఉపాధి హామీ జాబు కార్డు, డ్రైవింగ్ లైసెన్సుల్లో ఏదో ఒకటి సమర్పించవచ్చన్నారు. వయస్సు ధ్రువీకరణఎకు జనన ధ్రువీకరణ పత్రం తప్పనిసరి, గ్రామ వార్డు సచివాలయాలు విద్యా వనరుల కేంద్రాలు పాఠశాలల నుంచి ఆన్లైన్లో దరఖాస్తు చేయవచ్చన్నారు. ఆన్లైన్ పోర్టల్లో ప్రైవేటు పాఠశాలల నమోదు ప్రక్రియను మార్చి 10 వ తేదీ లోపు పూర్తిచేయనున్నారు.
ఈ నెల 20 నుంచి మార్చి 10వ తేదీ వరకు విద్యార్థుల నమోదు ప్రక్రియ చేపడుతారు. అర్హత నిర్ధారణ మార్చి 17న జరుగుతుంది. మొదటి విడత లాటరీ మార్చి 25 రెండో విడత లాటరీ ఏప్రిల్ 12న నిర్వహిస్తారు. ప్రైవేట్



కార్పొరేట్ పాఠశాలల్లో ఒకటో తరగతిలో ఉచిత ప్రవేశానికి అర్హులు దరఖాస్తు చేసుకోవాలని రవి కుమార్ కోరారు

## కోటప్పకొండ తిరునాళ్ల హుండీ ఆదాయం లెక్కింపు




నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 18: పల్నాడు జిల్లా కోటప్పకొండలో నిర్వహించిన వార్షిక తిరునాళ్ల సందర్భంగా భక్తులు సమర్పించిన హుండీ ఆదాయాన్ని పలువురు అధికారుల సమక్షంలో బుధవారం లెక్కించారు. ఆలయ కార్యనిర్వహణాధికారి ఆదాయం వివరాలు తెలిపారు. అయన తెలిపిన వివరాల ప్రకారం, దర్శన టికెట్లు, అన్నదానం విరాళాలు, ప్రసాదాల అమ్మకాలు మరియు హుండీ ద్వారా మొత్తం రూ.1,95,81,848 (ఒక కోటి తొంభై ఐదు లక్షల ఎనభై ఒక వేల ఎనిమిది వందల నలభై ఎనిమిది రూపాయలు) ఆదాయం లభించిందన్నారు. అదేవిధంగా భక్తులు సమర్పించిన నజరానాల్లో బంగారం: 3 గ్రాములు 055 మిల్లీగ్రాములు, వెండి: 278 గ్రాములు 300 మిల్లీగ్రాములు, యూఎస్ డాలర్లు: 13 లభించినట్లు అయన వెల్లడించారు.హుండీ లెక్కింపులు పారదర్శకంగా నిర్వహించబడినట్లు అధికారులు తెలిపారు. తిరునాళ్ల సందర్భంగా పెద్ద ఎత్తున విచ్చేసిన భక్తులకు అవసరమైన సౌకర్యాలు కల్పించేందుకు దేవస్థానం ప్రత్యేక ఏర్పాట్లు చేసినట్లు వారు పేర్కొన్నారు

## కళాశాల కేటాయింపుపై నిరసనతో నిలిచిపోయిన రాకపోకలు

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 18: పల్నాడు జిల్లా నరసరావుపేట పట్టణంలోని సత్తెనపల్లి రోడ్ మార్గంలో ఉన్న మైనారిటీ కళాశాల వద్ద బుధవారం నాడు ముస్లిం సంఘాలు రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేపట్టాయి. మైనారిటీ కళాశాల భవనాన్ని (కేంద్రీయ విద్యాలయ సంగతం) ఆధ్వర్యంలోని విద్యాసంస్థకు కేటాయించాలన్న అధికారుల నిర్ణయానికి వ్యతిరేకంగా ఈ నిరసన నిర్వహించినట్లు సంఘ ప్రతినిధులు తెలిపారు. మైనారిటీ ఆస్తులను పరిరక్షించాలని, కళాశాల హక్కులను కాపాడాలని వారు డిమాండ్ చేస్తూ పెద్ద సంఖ్యలో సభ్యులు రహదారిపై కూర్చొని ఆందోళన కొనసాగించారు. దీంతో సత్తెనపల్లినరసరావుపేట ప్రధాన మార్గంలో వాహన రాకపోకలు పూర్తిగా నిలిచిపోయాయి. భారీగా వాహనాలు ఆగిపోవడంతో ప్రయాణికులు తీవ్ర అసౌకర్యానికి గురయ్యారు. ఈ సమాచారం అందుకున్న పోలీసులు ఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని పరిశీలించారు. శాంతి భద్రతల పరిరక్షణకు అవసరమైన చర్యలు చేపట్టినట్లు అధికారులు తెలిపారు. సంఘ నాయకులతో చర్చలు జరిపి సమస్య పరిష్కారానికి చర్యలు తీసుకుంటామని సంబంధిత అధికారులు వెల్లడించతంతో ఆందోళనను విరమించారు.






## ఉపాధి పనులపై ప్రజా వేదిక

### జాబ్ కార్డు కలిగిన ప్రతి ఒక్కరికి 125 రోజులు పని కల్పించాలి

### ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్దాలింగమూర్తి

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి 18:---
మండలంలో 2024 ఏప్రిల్ నుండి 2025 మార్చి వరకు జరిగిన జాతీయ గ్రామీణ ఉపాధి హామీ పథకం పనులపై బుధవారం స్థానిక ఎంపీడీవో కార్యాలయంలో వద్ద సామాజిక తనిఖీ ప్రజావేదిక జరిగింది. 8 కోట్ల 63 లక్షల 94 వేల రూపాయలతో జరిగిన పనులలో మెటీరియల్ కు రెండు కోట్ల 24 లక్షల రూపాయలు కూలీల వేతనాలకు ఆరుకోట్ల 39 లక్షల రూపాయలు చెల్లించారు. పంట కాలువలు, పశువుల షెడ్లు,హార్ట్ కల్చరల్,హౌసింగ్,సీసీ రోడ్లు, ప్రహరీ గోడలు, నిర్మాణానికి నిధులు కేటాయించారు. గత పది రోజుల నుండి సామాజిక తనిఖీ బృందం గ్రామాలలో పనులను పరిశీలించి కూలీల విచారించారు. గ్రామసభలు నిర్వహించి సమస్యలను తెలపాలని కోరారు. మండలంలోని గ్రామాలలో సామాజిక తనిఖీ బృందం నివేదికను ప్రజా వేదికల్లో వెల్లడించారు. ఫీల్డ్ అసిస్టెంట్ల నుండి 89 వేల ఎనిమిది వందల యాభై తొమ్మిది రూపాయలు రికవరీ చెల్లించాలని అధికారులు ఆదేశించారు. ప్రజావేదికలో ప్రాజెక్టు డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి, ఏపీ డీవో జీవీ సత్యనారాయణ, విజిలెన్స్ ఆఫీసర్ హీరోలాల్ నాయక్, ఏ వి ఓ విజయలక్ష్మి, జె క్యూ సి ప్రభాకర్,ఎస్ ఆర్ పి తులసీ నాయక్,ఏపీఓ కోటిరెడ్డి, నాగేశ్వరరావు, ఉపాధి హామీ సిబ్బంది ఫీల్డ్ అసిస్టెంట్లు పాల్గొన్నారు.అనంతరం ప్రాజెక్ట్ డైరెక్టర్ సిద్ధ లింగమూర్తి మాట్లాడుతూ గ్రామాలలో ఉపాధి హామీ కూలీలకు 125 రోజులపాటు పని కల్పించాలని ఆయన తెలిపారు ఇప్పటికే గ్రామాలలో గ్రామ సభలు నిర్వహించి పనులు గుర్తించినట్లు తెలిపారు వేసవిలో వ్యవసాయ కూలీలకు పనులు కల్పించే విధంగా ఫీల్డ్ అసిస్టెంట్లు చొరవ చూపాలని అన్నారు.

## పంట నమోదు చేసుకుంటేనే సంక్షేమ పథకాలు.

### ఎడ్లపాడులో జిల్లా వ్యవసాయ అధికారి పరిశీలన.



చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :
ఎడ్లపాడు : సాగు చేసిన ప్రతి పంటను వ్యవసాయ శాఖ పంట యాప్లో నమోదు చేసుకుంటే వ్యవసాయ సంక్షేమ పథకాలన్నీ పొందవచ్చని జిల్లా వ్యవసాయ అధికారిఎం జగ్గారావు తెలిపారు.ఎడ్లపాడు మండలం తుర్లపాడు గ్రామంలో పంట నమోదు చేసుకున్న పొలాలను క్షేత్రస్థాయిలో పరిశీలించి,రికార్డులు తనిఖీ చేసి, సూపర్ చెక్ను నిర్వహించారు.ఈ సందర్భంగా మాట్లాడుతూ, 2025-26లో మండల రైతు సేవా కేంద్రాల సిబ్బంది నమోదు చేసిన పంటలను జియో ఫెన్సింగ్తో తనిఖీ చేశామని తెలిపారు. మండలంలో రబీ సీజన్లో 1220 హెక్టార్లలో సెనగ, 447 హెక్టార్లలో మొక్కజొన్నతో పాటు వరి, పొగాకు, కంది, మినుము, పెసర, వరిగ, జొన్న, నువ్వులు తదితర పంటల సాగు నమోదు జరిగిందని, ఇవన్నీ జియో ఫెన్సింగ్ విధానంలోనే నమోదు చేయబడ్డాయని ఆయన వివరించారు.అంతేకాకుండా,మండలంలోని అందరు రైతులు విధిగా 11 అంకెల విశిష్ట సంఖ్య కలిగి ఉండాలని సూచించారు.ఈ సంఖ్య కలిగినవారికే కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల పథకాలువర్తిస్తాయి. ఇంకా లేనివారు సమీప రైతు సేవా కేంద్రంలో నమోదు చేసుకుని పొందుకోవచ్చని కోరారు.ఈ కార్యక్రమంలో మండల వ్యవసాయ అధికారి ఏ.హరిప్రసాద్, గ్రామ వ్యవసాయ స్నేహితులు విజయలక్ష్మి, గ్రామ రైతులు పాల్గొన్నారు

## ఇంటి పన్ను బకాయిలు తక్షణమే చెల్లించాలి

### దీర్ఘకాలిక బకాయిలు ఉన్న యజమానులకు రిజిస్టర్ పోస్టు ద్వారా స్పెషల్ నోటీసులు జారీ

### పంచాయితీ ఈవో కసిన్యా నాయక్



పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి18:
కారంపూడి పట్టణంలో ఇంటి పన్ను బకాయాలను తక్షణమే చెల్లించి గ్రామపంచాయతీ అధికారులకు సహకరించాలని పంచాయతీ ఈవో కె. కసిన్యా నాయక్ అన్నారు.బుధవారం స్థానిక గ్రామపంచాయతీ కార్యాలయంలో విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఆదేశాల మేరకు ఇంటి పన్ను బకాయిలను వేగవంతం చేస్తున్నట్లు తెలిపారు. దీర్ఘకాలికంగా ఉన్న ఇంటి పన్ను బకాయిలకు ప్రత్యేక నోటీసులు జారీ చేస్తామని తెలిపారు ఇంటి యజమానులు రెండు మూడు రోజుల్లో గ్రామపంచాయతీ సిబ్బందికి బకాయిలు చెల్లించాలని అన్నారు లేదంటే రిజిస్టర్ పోస్టు ద్వారా నోటీసులు జారీ చేయిస్తున్నట్లు ఆయన తెలిపారు

## ప్రారంభమైన రంజాన్ తరావి ప్రార్ధనలు

**-అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ జానీ -నేటి నుండి రంజాన్ ఉపవాసాలు ప్రారంభం**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 18:
పవిత్ర రంజాన్ నెల దీక్షలు ఈనెల 19 వ తేదీ నుండి ప్రారంభమవుతాయని అంజుమన్ కమిటీ అధ్యక్షులు అబ్దుల్ రహీమ్ జానీ తెలిపారు . స్థానిక అంజుమన్ మసీద్ ప్రాంగణంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ముస్లింలకు అతి పవిత్ర మాసమైన రంజాన్ దీక్షలు నేటి నుండి ప్రారంభమవుతాయన్నారు. పట్టణంలోని 17 మసీదులో రంజాన్ మాసానికి సంబంధించిన అన్ని సదుపాయాలు ఏర్పాట్లు పూర్తయ్యాయని అన్నారు . ప్రతి ఒక్క ముస్లిం విధిగా ఈ దీక్షలో పాల్గొని దేవుని ఆశీస్సులు దీవెనలు పొందాలని ఆయన ఆకాంక్షించారు. జకాత్ ఇవ్వగలిగే స్తోమత ఉన్న ముస్లిం సోదరులు కూడా విధిగా చెల్లించాలని ఆయన తెలిపారు. అదేవిధంగా జమేదార్ పేట ,ఇస్లాంపేట బరియల్ గ్రౌండ్లో రంజాన్ కు సంబంధించిన ప్రత్యేక ఏర్పాట్లు చేస్తున్నామన్నారు. ఈ కార్యక్రమంలో కమిటీ సెక్రటరీ అబ్దుల్ కరీం వైస్ ప్రెసిడెంట్ బాజీవలి సభ్యులు అబ్దుల్ మజీద్ మత పెద్దలు తదితరులు పాల్గొన్నారు.



## అతివేగానికి యువకుడు మృతి

### - బాలికకు గాయాలు

పెన్ పవర్ కారంపూడి వెంకటేష్ పెనుగొండ్ల ఫిబ్రవరి 18:-----
అతివేగం ప్రమాదకరమని అధికారులు హెచ్చరిస్తున్న యువత మాత్రం తమ పందాన్ని మార్చుకోవటం లేదు బుధవారం అతివేగంగా వస్తున్న యువకుడు బాలికను ఢీకొని సమీపంలోని విద్యుత్ స్తంభానికి తగిలి మృతి చెందిన సంఘటన బుధవారం మండల కేంద్రమైన కారంపూడి లోని ఆదినారాయణ కాలనీలో చోటుచేసుకుంది బొల్లాపల్లి మండలం గుమ్మనంపాడు గ్రామానికి చెందిన మన్సూర్ (24) ద్విచక్ర వాహనంపై అతివేగంగా కారంపూడి వస్తుండగా ఆదినారాయణ కాలనీ సమీపంలో రోడ్డు దాటుతుండగా శిరీష అనే బాలికను ఢీకొని సమీపంలోని విద్యుత్ స్తంభానికి తగలటంతో తలకు బలమైన గాయాలు తగిలాయి దీనితో మున్సూర్ అక్కడికక్కడే మృతి చెందాడు శిరీష అనే బాలికను మెరుగైన వైద్యం కోసం పిడుగురాళ్ల వైద్యశాలకు తరలించారు. పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు







## ఘంటసాల పోలీస్ స్టేషన్ సందర్శించిన ఏలూరు రేంజ్ ఐజి జి వి జి అశోక్ కుమార్ గాడ్ ఆఫ్ హానర్‌తో ఘ న స్వాగతం పలికిన ఘంటసాల పోలీస్ శాఖ

చల్లపల్లి పెన్ పవర్ ఫిబ్రవరి 18
ఘంటసాల పోలీస్ స్టేషన్ వార్షిక తనఖీల్లో బాగంగా ఏలూరు రేంజ్ ఐజీ జివిజి అశోక్ కుమార్ బుధవారం సందర్శించారు.
ఈ సందర్బంగా కృష్ణాజిల్లా ఎస్పీ పి.విద్యా సాగర్ నాయుడు పూలమొక్క ఇచ్చి స్వాగతం పలుకగా హెడ్ కానిస్టేబుల్ వి.నాగేశ్వరరావు ఆధ్వర్యంలో ఘంటసాల పోలీస్ స్టేషన్ సిబ్బంది గార్డ్ ఆఫ్ హానర్ తో స్వాగతం పలికారు.
అలాగే ఘంటసాల స్టేషన్ కు వచ్చిన ఐజీ అశోక్ కుమార్ ను తహసీల్దార్ బి.విజయ కుమార్, ఎంపీడీఓ డి.సుబ్బారావు మర్యాద పూర్వకంగా కలిశారు.
పోలీస్ స్టేషన్ ప్రాంగణంలో ఐజీ అశోక్ కుమార్



మొక్కలు నాటారు.
ముందుగా ఘంటసాల పోలీస్ స్టేషన్కు వచ్చిన ఎస్పీ విద్యా సాగర్ నాయుడుకు చల్లపల్లి సీఐ ఈశ్వరరావు, ఎస్ఐ చందన స్వాగతం పలికారు.
ఈ కార్యక్రమంలో ఇన్చార్జి డీస్పీ రాజా, చల్లపల్లి,



అవనిగడ్డ సీఐలు కె.ఈశ్వరరావు, జి.యువ కుమార్, ఎస్బి సీఐ సత్య కిషోర్, ఘంటసాల, మోపిదేవి ఎస్ఐ వేమన చందన, పి.గౌతమ్ కుమార్, పోలీస్ సిబ్బంది, మహిళా పోలీసులు పాల్గొన్నారు

## ప్రజా సమస్యల కంటే.. జగన్ ఎజెండానే వైసీపీ సభ్యులకు ముఖ్యమైపోయింది : ప్రత్తిపాటి

వైసీపీ ఎమ్మెల్సీల ధోరణిపై సొంతపార్టీ శ్రేణులే తలలు పట్టుకుంటున్నారు : ప్రత్తిపాటి

జగన్ కుంభకోణాలు, దోపిడీలపై ప్రజల్లో చర్చ జరగకూడదన్నదే వైసీపీ సభ్యుల అంతిమ లక్ష్యం : ప్రత్తిపాటి.

టీటీడీకి నెయ్యి సరఫరా చేయడం లేదని హెరిటేజ్ స్పష్టంగా చెప్పినా.. వైసీపీ సభ్యులు కుక్కతోక పట్టుకొని గోదారి ఈదే ప్రయత్నం చేస్తున్నారు. :ప్రత్తిపాటి

తన కొలంబో పర్యటనపై వైసీపీ అవినీతి మీడియా దుష్ప్రచారానికి లోకేశ్ సమాధానం కుక్కకాటుకు చెప్పుదెబ్బలా ఉంది. : ప్రత్తిపాటి

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 18 :
చిలకలూరిపేట : మంత్రి నారా లోకేశ్ కొలంబో పర్యటనపై పనిగట్టుకొని మరీ దుష్ప్రచారం చేయడం సాక్షి మీడియా బరి తెగింపునకు పరాకాష్ట. సొంత ఖర్చులతో క్రికెట్ మ్యాచ్ చూడటానికి వెళ్లడాన్ని తప్పుపడుతూ.. అవినీతి మీడియా తన అవాస్తవాలను ప్రజలపై రుద్దే ప్రయత్నం చేసింది. జగన్ సంతోషం కోసం... జనం మనసుల్లో విషబీజాలు నాటే దినచర్యలో వైసీపీ నేతలు.. సాక్షి మీడియా బరితెగించి ప్రవర్తిస్తున్నారు. కుక్కకాటుకు చెప్పుదెబ్బలా ... సాక్షి దుష్ప్రచారాన్ని లోకేశ్ తనదైన శైలిలో తిప్పికొట్టారు. అవినీతి మీడియా విషపురాతల సృష్టికర్తలకు.. లోకేశ్ సమాధానం కుక్కకాటుకు చెప్పుదెబ్బలా గట్టిగా తగిలిందనే చెప్పాలి. గతంలో లోకేశ్ పై హద్దులు మీరి చేసిన దుష్ప్రచారానికి, కోర్టుల్లో క్షమాపణలు చెప్పుకునే దుస్థితి కల్పించినా.. సాక్షి రాతల్లో మార్పురాలేదు.
రచ్చ చేయడానికే సభకు వస్తున్నారు..
వైసీపీ ఎమ్మెల్సీలు మండలికి వస్తున్నది ప్రజాసమస్యలపై చర్చకు.. రాష్ట్రానికి మేలు చేసే అంశాలపై ప్రభుత్వానికి సలహాలు..సూచనలు ఇవ్వడానికి కాదని వారి వైఖరిని బట్టే అర్థమవుతోంది. కేవలం ఒక ఎజెండా ప్రకారం..సభను అడ్డుకోవాలి.. రచ్చ చేయాలి అన్నదే వారి లక్ష్యంగా కనిపిస్తోంది. టీటీడీకి నెయ్యి సరఫరా చేయడం లేదని హెరిటేజ్ సంస్థ స్పష్టంగా ఆధారాలు బహిర్గతం చేసినా కూడా.. వైసీపీనేతలు ఆ సంస్థను బదనాం చేయడం కుక్కతోక పట్టుకొని గోదారి ఈదడమే అవుతుంది. జగన్ సాగించిన కుంభకోణాలు. దోపిడీలపై కూటమిప్రభుత్వం చేపట్టిన విచారణ.. రోజురోజుకీ బయటకొస్తున్న నాటి వైసీపీ ప్రభుత్వ అవినీతి వ్యవహారాలపై ప్రజల్లో చర్చ జరగకూడదు.. వారి మనసుల్లో ఎక్కడా జగన్ దుర్మార్గాలు ఎస్టాబ్లిష్ అవకూడదన్న ఏకైక లక్ష్యంతోనే వైసీపీ సభ్యులు అడుగడుగునా సభా నిర్వహణకు అడ్డు తగులుతున్నారు. కల్తీ నెయ్యి స్కామ్ లో జగన్ సహా నాటి టీటీడీ పెద్దల పాత్ర ప్రజలకు తెలియకూడదన్న దురుద్దేశంతోనే, వైసీపీ సభ్యులు హెరిటేజ్ డెయిరీపై బురదజల్లుతున్నారు
వైసీపీ సభ్యుల తీరుపై సొంతపార్టీ శ్రేణులే తలలు పట్టుకుంటున్నారుపెద్దలసభను వైసీపీ సభ్యులు కావాలనే పెడదారి పట్టిస్తున్నారు. ఎవరికి వారే యమునా తీరే అంటున్న వైసీపీసభ్యుల ప్రవర్తనపై సొంత కార్యకర్తలే



తలలు పట్టుకుంటున్నారు. ఆధిపత్య భావజాలంతో తమలే తాము కలహించుకుంటూ.. పెద్దల సభ గౌరవప్రతిష్టల్ని బజారుకీడుస్తున్నారు. ప్రజలకు ఉపయోగపడే అంశాల కంటే.. తమ నాయకుడి ఆదేశాలే తమకు మిన్న అన్నట్టు ప్రవర్తిస్తున్నారు. మండలి మర్యాదను మంటగలపాలన్న ఆరాటం తప్ప... ప్రభుత్వ విధానాలపై చర్చించాలన్న ఆలోచన వైసీపీసభ్యులకు లేకపోవడం విచారకరం." అని మాజీమంత్రి ప్రత్తిపాటి బుధవారం ఒక ప్రకటనలో అభిప్రాయపడ్డారు.

## రాష్ట్ర, జాతీయ స్థాయిలో మెరిసిన క్రీడాకారులకు ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందనలు..

పెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 18.
క్రీడా రంగంలో గుంటూరు యువత తమ ప్రతిభను చాటుకుంటూ రాష్ట్ర, జాతీయ స్థాయిలో విశిష్ట విజయాలు సాధిస్తున్నారని, వీరి విజయాలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తున్నాయని ఎమ్మెల్యే గళ్ళా మాధవి పేర్కొన్నారు. ఇటీవల కర్నూల్ లో 13 నుంచి 15వ తేదీ వరకు నిర్వహించిన అమరావతి రాష్ట్ర పవర్ లిఫ్టింగ్ పోటీల్లో గుంటూరు క్రీడాకారులు మెడల్స్ సాధించి ప్రతిభ కనబరిచారు. 76 కేజీల విభాగంలో టి. నాగజ్యోతి బంగారు పతకం సాధించడమే కాకుండా "ఉక్కు మహిళ" అవార్డును కూడా దక్కించుకున్నారు. అదేవిధంగా టీం ఛాంపియన్ షిప్‌లో ద్వితీయ స్థానం సాధించడంలో ఆమె కీలక పాత్ర పోషించారు.
పి. రీహాన్ ఖాన్ 53 కేజీల విభాగంలో ద్వితీయ స్థానం సాధించగా, కే. సత్యరామరాజు 53 కేజీల విభాగంలో డెడ్ లిఫ్ట్‌లో బంగారు పతకం గెలుచుకున్నారు. వినోద్ కుమార్ 74 కేజీల విభాగంలో డెడ్ లిఫ్ట్‌లో బంగారు పతకం సాధించారు.
అదేవిధంగా, రోల్ బాల్ ఫెడరేషన్ ఆఫ్ ఇండియా ఆధ్వర్యంలో 14, 15 ఫిబ్రవరి 2026 తేదీల్లో ఇంటర్నేషనల్ పబ్లిక్ స్కూల్ సింగరాయకొండ, ప్రకాశం జిల్లాలో నిర్వహించిన "అస్మితా రోల్ బాల్ లీగ్" పోటీల్లో గుంటూరు నుంచి కైవల్య శ్రీ, మనస్విని, అమూల్య, హృతిక యశోద, లేహశృతి ఐదు మ్యాచ్‌లలో నాలుగు మ్యాచ్‌లు గెలిచి ద్వితీయ స్థానంలో నిలిచారు. అమరావతి పవర్ లిఫ్టింగ్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జనవరిలో హరిద్వార్, ఉత్తర ఖాండ్ లో నిర్వహించిన జాతీయ స్థాయి పవర్ లిఫ్టింగ్ పోటీల్లో పతకాలుటి. నాగజ్యోతి, జీ. స్వాతి సాధించారు. ఈ క్రీడాకారులందరని గుంటూరు పశ్చిమ నియోజకవర్గ ఎమ్మెల్యే గళ్ళా మాధవి అభినందించారు. వీరికి శిక్షణనిచ్చిన కోచ్‌లు షేక్ ఇమ్రాన్, షేక్ ఇష్రత్‌లను అందరూ అభినందించారు.
ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడుతూ, మన విద్యార్థులు



రాష్ట్ర స్థాయిలోనే కాకుండా జాతీయ, అంతర్జాతీయ స్థాయిలోనూ మెడల్స్ సాధించి గుంటూరు పేరు మరింత ప్రతిష్టాత్మకంగా నిలబెట్టాలని" ఆకాంక్షించారు. క్రీడాకారులకు ప్రభుత్వం ఎల్లప్పుడూ ప్రోత్సాహం అందిస్తుందని ఎమ్మెల్యే గళ్ళా మాధవి హామీ ఇచ్చారు.
ఈ కార్యక్రమంలో కోచ్ ఖమురుద్దీన్, షేక్ అబ్దుల్ రహీం, చంద్రగిరి బాబు, డాక్టర్ సుస్మిత, సయ్యద్ చాంద్ తదితరులు పాల్గొన్నారు

## రంజాన్ మాసాన్ని పురస్కరించుకుని ముస్లింలకు ఎటువంటి ఇబ్బందులు లేకుండా చూడాలి..

బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 18.
గుంటూరు నగరంలోని మసీదుల వద్ద పక్కాగా ఏర్పాట్లు చేయాలని నగర కమిషనర్ కె.మయూర్ అశోక్ ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు. బుధవారం కమిషనర్ చాంబర్ లో ప్రజారోగ్య, ఇంజినీరింగ్ అధికారులతో రంజాన్ పండుగ సందర్భంగా మసీదుల వద్ద తీసుకోవాల్సిన చర్యలపై సమావేశం జరిగింది.
ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ నగరంలోని అన్ని మసీదులు, ఈద్గాల పరిసరాల్లో ప్రత్యేక పారిశుధ్య పనులు చేపట్టాలని, రంజాన్ నెలలో వ్యర్థాల సేకరణ కోసం అదనపు సిబ్బందిని కేటాయించి ఎప్పటికప్పుడు చెత్తను తొలగించాలని సూచించారు. మురుగు కాలువలను శుభ్రం చేయడంతో పాటు బ్లీచింగ్ పౌడర్ చల్లడం, యాంటీ లార్వా ఆపరేషన్లను ముమ్మరం చేయాలని ప్రజారోగ్య అధికారులకు స్పష్టమైన ఆదేశాలు జారీ చేశారు. నగరంలో రంజాన్ సందర్భంగా ఏర్పాటు చేసే హలీం సెంటర్లకు తాత్కాలిక ట్రేడ్ లైసెన్సులు జారీ చేయాలని, అదే సమయంలో ఆహార నాణ్యత విషయంలో ఎట్టి పరిస్థితుల్లోనూ రాజీ పడకూడదని ఎస్ఎస్ లు పర్యవేక్షణ చేయాలని ఆదేశించారు. ఆయా సెంటర్లలో వచ్చే వ్యర్థాలను కమర్షియల్ ఏజన్సీల ద్వారానే సేకరణ జరగాలన్నారు. మసీదులకు వెళ్లే ప్రధాన రహదారుల్లో వీధి దీపాలు వెలిగేలా చూడాలని, ఎక్కడైనా మరమ్మతులు ఉంటే తక్షణమే పూర్తి చేయాలన్నారు. తాగునీటి ఎద్దడి తలెత్తకుండా, అవసరమైన చోట్ల ట్యాంకర్ల ద్వారా నీటి సరఫరా జరిగేలా చూడాలని ఇంజినీరింగ్ అధికారులను ఆదేశించారు.సమావేశంలో సిఎంఓహెచ్ డాక్టర్ శాంతికళ, ఎస్ఈ వెంకటేశ్వరరావు, విఏఎస్ డాక్టర్ నాగేశ్వరరావు, బయాలజిస్ట్ శేషయ్య, ఈఈ విష్ణు, ఎస్ఎస్ లు రాజేష్, ఐజాక్, సాంబయ్య తదితరులు పాల్గొన్నారు.



## ప్రభుత్వ నిబంధనల ప్రకారమే వేలంపాట నిర్వహించాము మండల దేవదాయ శాఖలో ఎలాంటి అవినీతి జరగలేదు బెల్లంకొండ దేవదాయ శాఖ ఈవో కోటిరెడ్డి



బెల్లంకొండ ఫిబ్రవరి 18 పెన్ పవర్ బెల్లంకొండ మండలం కేతవరం వేలం పాట ప్రభుత్వ నిబంధన ప్రకారం నిర్వహించామని బెల్లంకొండ దేవాదాయ శాఖ ఈవో కోటిరెడ్డి తెలిపారు మండలంలోని దేవాదాశాఖ పరిధిలో ఉన్నటువంటి భూములు ప్రభుత్వ నిబంధనల ప్రకారం ఇతరులను నిర్మిస్తున్నామని ఎలాంటి అవినీతికి తావు లేకుండా కార్యక్రమం నిర్వహించామని అన్నారు కేతవరం దేవాదాశాఖ 600 ఎకరాల భూమిని దళారుల చేతిలో పెట్టామని వచ్చిన వార్తల్ని ఆయన ఖండించారు 600 ఎకరాల భూమి సుమారు 25లక్షల 25 వేల రూపాయలు వేలం నిర్వహించి ఆ డబ్బును డిడి రూపంలో దేవాదాయ శాఖ కు చెల్లించడం జరుగుతుందని ప్రభుత్వం వారి నిబంధనల మేరకే ఈ కార్యక్రమం నిర్వహించామని మండలంలో ఉన్న దేవాలయాలు అభివృద్ధికి ప్రభుత్వం చేస్తున్న కృషిని తోడ్పాటు చేస్తున్నామని కేతవరం శ్రీ లక్ష్మీ నరసింహ స్వామి వారి దేవాలయం ముంపు పరిధిలో ఉందని ఆలయం అభివృద్ధి కోసం ప్రభుత్వం మరియు స్వామివారి భూములు తో వచ్చే ఆదాయాన్ని అన్నారు ఇలాంటి వార్తలని ప్రజలు భక్తులు నిష్పష్టంగా పరిశీలించి నిజ నిజాలు తెలుసుకోవాలని ఎవరు తెలిపారు ఈ కార్యక్రమంలో సీనియర్ అసిస్టెంట్ జాలయ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు

## రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ నడుస్తుంది.. శ్రీనివాస..



.బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 18.
భారతీయ జనతాపార్టీ రాష్ట్ర అధికార ప్రతినిధి దర్శనపు శ్రీనివాస్ ఈనెల 14వ తారీఖున రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన బడ్జెట్ మీద మీడియా సమావేశం ఏర్పాటు చేసి బడ్జెట్ వివరాలను తెలియజేసారు రాష్ట్ర మొత్తం బడ్జెట్ 3లక్షల 32వేల 205 కోట్లు ముఖ్యంగా వ్యవసాయ అనుబంధ రంగానికి 53.752 కోట్లు ఉచిత విద్యుత్తు రైతులకు 13.722 కోట్లు తల్లికి వందనం పథకం పేరుతో 9. 668 కోట్లు స్కూల్ ఎడ్యుకేషన్ కొరకు 32 వేల 308 కోట్లు మెడికల్ అండ్ హెల్త్ కొరకు 19.306 కోట్లు గ్రామీణ అభివృద్ధి పంచాయతీరాజ్ అండ్ రూరల్ డెవలప్మెంట్ కొరకు.. 22.941 కోట్లు ముఖ్యంగా రాయలసీమ అభివృద్ధి కొరకు 30 వేల కోట్లు.. ఇలా రాష్ట్ర బడ్జెట్ను ప్రతి ఒక్క ప్రాంతాన్ని అభివృద్ధి కొరకు.. ఎన్డీఏ కూటమి సర్కారు.. ముఖ్యంగా రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు నాయకత్వంలో.. ఉపముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ నాయకత్వంలో.. రాష్ట్రం అభివృద్ధి పథంలో నడుస్తుంది.. కేంద్రంలో ఉన్న భారతీయ జనతాపార్టీ ఎన్డీఏ ప్రభుత్వం.. ఆంధ్రప్రదేశ్ కి అన్ని రకాలుగా సహకరిస్తుంది.. అని శ్రీనివాస్ తెలిపారు.. రాష్ట్రంలో డబల్ ఇంజన్ సర్కార్ నడుస్తుంది.. ఈ ప్రభుత్వం పేదల ప్రభుత్వమని శ్రీనివాస్ తెలిపారు.. 2019 నుండి 2024 వరకు రాష్ట్రంలో ఒక రకమైన దోపిడీ పాలన సాగింది.. జగన్ ముఖ్యమంత్రిగా ఉన్న సమయంలో రోడ్లు గాని కాలువలు గాని రైతులకు వసతులు గాని.. కనీసం పశువులకు మంచినీరు కూడా ఈలేని పరిస్థితిలో గత ప్రభుత్వం ఉందని.. అలాంటి వైఎస్ఆర్ పార్టీ గూండాలు.. ఈరోజు ప్రజలకు మేలు చేస్తుంటే.. కూటమి సర్కార్ పై అసత్య ఆరోపణలు చేస్తూ.. ప్రజలను తప్పుదో పట్టిస్తున్నారు.. జగన్మోహన్ రెడ్డి అధికారంలో ఉన్నప్పుడు రాష్ట్ర బడ్జెట్ను దోపిడీదారులైన సజ్జల రామకృష్ణారెడ్డి జగన్మోహన్ రెడ్డి సుబ్బారెడ్డి విజయ్ సాయి రెడ్డిలు కూర్చొని.. రాష్ట్ర బడ్జెట్ను తన పార్టీ గూండాలకు ఏరకంగా పంచి పెట్టాలో ఆలోచించేవారు... ఇప్పుడు ఎన్డీఏ సర్కార్ మాత్రం.. ఐఏఎస్ ఐపీఎస్ ల సమక్షంలో చంద్రబాబు నాయుడు నిపుణులైన పెద్దల సమక్షంలో.. రాష్ట్ర బడ్జెట్ని రూపొందిస్తారు.. కూటమి సర్కారు ఆంధ్రప్రదేశ్ ప్రజలకు చేస్తున్న మంచి పనుల గురించి భారతీయ జనతా పార్టీ ప్రజలకు తెలియజేసే విధంగా.. రాష్ట్రంలో అన్ని ప్రాంతాల్లో మీడియా సమావేశం ఏర్పాటు చేసి.. బడ్జెట్ వివరాలను డబల్ ఇంజన్ సర్కార్డు చేసే పనులు తెలియజేయాలని.. బిజెపి పార్టీ రాష్ట్ర అధ్యక్షులు పివిఎన్ మాధవ్ పిలుపుమేరకు.. మీడియా సమావేశం ఏర్పాటు చేసి ప్రజలకు బడ్జెట్ వివరాలు తెలియజేసినట్లు శ్రీనివాస్ తెలిపారు... ఈ మీడియా సమావేశంలో భారతీయ జనతాపార్టీ జిల్లా అధ్యక్షులు చెరుకూరి తిరుపతిరావు ఎస్సీ మోర్చా రాష్ట్ర ఉపాధ్యక్షులు కంతేటి బ్రహ్మయ్య ఓబీసీ మోర్చా రాష్ట్ర కార్యదర్శి కుమార్ గౌడ్ మహిళా మోర్చా రాష్ట్ర కార్యదర్శి పావని రాష్ట్ర బ్రాహ్మణ వెల్ఫేర్ కార్పొరేషన్ డైరెక్టర్ గంగాధర్ భారతీయ జనతాపార్టీ సీనియర్ నాయకులు పాలపాటి రవికుమార్ కిసాన్ మోర్చా రాష్ట్ర ప్రధాన కార్యదర్శి వైవీ సుబ్బారావు జిల్లా ప్రధాన కార్యదర్శులు బజరంగ్ రామకృష్ణ దేసు సత్యనారాయణ మరియు జిల్లా మండల స్థాయి నాయకులు తదితరులు పాల్గొన్నారు

## వైఎస్ఆర్సిపి అధికారంలో ఉన్నప్పుడు ఎగ్ పఫ్ఫులు తిన్నారు మీకు లెక్కలు చెప్పే దమ్ముందా... రాచకొండ లక్ష్మయ్య..



బపెన్ పవర్, గుంటూరు, ఫిబ్రవరి, 18.
ఇవాళ మాజీ శాసనసభ్యులు సుధాకర్ బాబు అంట.బిల్ గేట్స్ తిన్న సమోసా & తాగిన టీ ఖర్చులు చెప్పాలని డిమాండ్ చేస్తున్నాడు, జగన్మోహన్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు మీటింగ్ పెట్టినప్పుడల్లా ఎంత ఖర్చయిందో గత ఐదు సంవత్సరాలలో ఎంత ఖర్చయిందో చెప్పాలి మీరు ఖర్చుపెట్టిన ప్రతి పైసా లెక్క చెప్పండి అప్పుడు మాట్లాడదాం మీడియా ఉంది మనం ఏదైనా మాట్లాడొచ్చు అనుకోవచ్చు కానీ ప్రజలు నవ్వుతున్నారు, ఇంత దిగజారి మాట్లాడుతు న్నారని అది తెలుసుకో గత ఐదు సంవత్సరాలు ఎమ్మెల్యేగా ఉండవు నీ నియోజకవర్గంలో ఎంత అభివృద్ధి చేశావు చెప్పగలిగే దమ్ముందా?? దాని గురించి మాట్లాడు బిల్ గేట్స్ రాక వల్ల రాష్ట్రానికి ఏం ఉపయోగమో చెప్పాలని కూడా డిమాండ్ చేస్తున్నావు,జస్ట్ జగన్మోహన్ రెడ్డి తిన్న ఎగ్ పఫ్స్ కే 3.62 కోట్లు ఖర్చయిన విషయం పబ్లిక్ కి పబ్లిక్ గానే తెలిసినప్పుడు.ఇతను అదేదో నోట్లో & చెవిలో పెట్టుకున్నాడంట, అందుకే ఆరోజు ఇలా డిమాండ్ చేయలేకపోయాడంట ఫాఫమ్ ఐటీ సెక్టర్ డెవలప్మెంట్ కిమన ముఖ్యమంత్రి చంద్రబాబు చేసిందేమీ లేదని ఈ 7వలే కూస్తుంటారు, & రాషేకర్రెడ్డే కంప్యూటర్ రంగాన్ని పైకి లేపాడని జాకీలేసి పైకి లేపుతుంటారు, కానీబిల్ క్లింటన్ మొదలుకుని బిల్ గేట్స్ లాంటి దిగ్గజాలు మన ముఖ్యమంత్రి చంద్రబాబు ను కలిసినప్పుడల్లా ముండ్ పులు 7స్తూ ఉంటారు, ముఖ్యమంత్రి
చంద్రబాబు వంటవాళ్లతో ఒప్పందాలు చేసుకున్నారని పక్క రాష్ట్ర డ్రైనేజి నోరు దఫ్ఫా గాడు వాగితే.ఆ విషయాన్ని ప్రెస్మీట్ పెట్టి మరీ చెప్తాడు ఐదు సంవత్సరాల్లో అభివృద్ధి గురించి మాట్లాడలేని మాజీ శాసనసభ్యులు సుధాకర్ బాబు ఇప్పుడు మాట్లాడతావా డిమాండ్ చేస్తున్నావా? నీకు లెక్కలు చెప్పాలా ఏదో ఒకసారి గెలిచావని అంత పెద్ద పెద్ద మాటలు మాట్లాడుతున్నావ్ నోరు అదుపులో పెట్టుకొని మాట్లాడు ఖబర్దార్ జాగ్రత్త జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ జిల్లా బీసీ సెల్ అధికార ప్రతినిధి లక్ష్మయ్య హెచ్చరించారు

# జాతీయస్థాయిలో కొమ్మారెడ్డి విద్యార్థుల ప్రతిభ

మచిలీపట్నం (పెన్ పవర్) ఫిబ్రవరి 18 :
ఎడ్యుహంట్ నీట్– ఐఐటి అకాడమీ, విశాఖపట్నం వారు జాతీయ స్థాయిలో నిర్వహించిన కలాం సైన్స్ ఒలింపియాడ్ మరియు శ్రీనివాస రామానుజన్ మ్యాథ్స్ ఒలింపియాడ్ లలో మా కొమ్మారెడ్డి స్కూల్ విద్యార్థులు లెవెల్ 1 లో తరగతుల వారీగా వివిధ జాతీయ స్థాయి ర్యాంకులు సాధించి లెవెల్ 2 కు ఎంపికయ్యారు. వీరికి గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ ను ప్రధానం చేయడం జరిగింది.
కలాం సైన్స్ ఒలింపియాడ్ లో తరగతుల వారీగా జాతీయ స్థాయి లో ప్రతిభ చూపిన మా విద్యార్థులు :-
ఇ. దివిజ (10 వ తరగతి) – జాతీయ స్థాయి 54 ర్యాంక్ గోల్డ్ మెడల్
కె. వెంకట పావని (10 వ తరగతి) – జాతీయ స్థాయి 101 ర్యాంక్ సిల్వర్ మెడల్
యస్. గీతిక ప్రియ (9 వ తరగతి ) జాతీయ స్థాయి 2,101 ర్యాంక్ గోల్డ్ మెడల్
యం. పృథ్వి తేజ (9 వ తరగతి ) జాతీయ స్థాయి 2,285 ర్యాంక్ సిల్వర్ మెడల్
హెచ్.ఎ. ఫాతిమా 9 వ తరగతి ) జాతీయ స్థాయి 2,285 ర్యాంక్ సిల్వర్ మెడల్
యస్. జాహ్నవి ( 8 వ తరగతి) జాతీయ స్థాయి 6,750 ర్యాంక్ గోల్డ్ మెడల్
సి. హెచ్. అక్షయ నాగ సింధు ( 8 వ తరగతి) జాతీయ స్థాయి 7,525 ర్యాంక్ సిల్వర్ మెడల్
వి. మోజెస్ ఫిన్ని ( 8 వ తరగతి) జాతీయ స్థాయి 7,525 ర్యాంక్ సిల్వర్ మెడ ఈ విద్యార్థులను స్కూల్ డైరెక్టర్ కొమ్మారెడ్డి కిషోర్ స్కూల్ సెక్రెటరీ మరియు



కరెస్పాండెంట్ కె. యస్. వి. జి. శోభ కొమ్మారెడ్డి ఎడ్యుకేషనల్ సొసైటీ ప్రెసిడెంట్ శ్రీ కొమ్మారెడ్డి చైతన్య, డైరెక్టర్ & వైస్ ప్రిన్సిపాల్ కొమ్మారెడ్డి హరణి గారు, స్కూల్ హెచ్ఎం ఎన్.శ్రీనివాసరావు ఉపాధ్యాయిని, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు అభినందించారు

# రీ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలి

మచిలీపట్నం (పెన్ పవర్ )ఫిబ్రవరి 18:



రీ సర్వే కార్యక్రమాన్ని పకడ్బందీగా నిర్వహించాలని జిల్లా కలెక్టర్ డీకే బాలాజీ అధికారులను ఆదేశించారు. బుధవారం మధ్యాహ్నం జిల్లా కలెక్టర్ గుడివాడ ఆర్డిఓ కార్యాలయాన్ని సందర్శించి డివిజన్ పరిధిలో రీ సర్వే జరుగుతున్న 4 గ్రామాల రికార్డులను పరిశీలించి సర్వే ఎలా చేశారు, ఏమైనా సమస్యలు ఉన్నాయా అని వివరాలను సంబంధిత సర్వేయర్లతో మాట్లాడీ తెలుసుకున్నారు.
అంతేకాకుండా డివిజన్ పరిధిలో ప్రభుత్వం ప్రజలకు కల్పించిన రెవెన్యూ క్లినిక్ వంటి వివిధ రకాల నూతన సేవల అమలు గురించి సమీక్షించారు.అనంతరం కలెక్టర్ పట్టణంలోని ఇందిరా కాలనీ సందర్శించి అక్కడ సమకూరుస్తున్న వసతులకు సంబంధించి జరుగుతున్న అభివృద్ధి పనులు పరిశీలించారు. ముఖ్యంగా మురుగునీటి వ్యవస్థ, రహదారి నిర్మాణ పనులు సజావుగా పూర్తి చేయాలని సూచించారు. ఈ పర్యటనలో కలెక్టర్ వెంట సహాయ కలెక్టర్ ఫర్హీన్ జాహిద్, గుడివాడ ఆర్డిఓ జి బాలసుబ్రమణ్యం, తహసిల్దారు కిరణ్, పలువురు రెవెన్యూ సిబ్బంది, సర్వేయర్లు పాల్గొన్నారు

# గుడివాడ రూరల్ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఏలూరు రేంజ్ ఐజిపి జి.వి.జి.అశోక్ కుమార్ ఐపీఎస్

## గుడివాడ సర్కిల్ కార్యాలయాన్ని ఆకస్మిక తనిఖీ చేసిన ఏలూరు రేంజ్ ఐజిపి

మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 18:
ఆకస్మిక తనిఖీల్లో భాగంగా ఈరోజు ఏలూరు రేంజ్ ఐజిపి జి.వి.జి అశోక్ కుమార్ ఐపీఎస్ కృష్ణా జిల్లా జిల్లా ఎస్పీ వి.విద్యాసాగర్ నాయుడు తో కలిసి గుడివాడ సర్కిల్ కార్యాలయాన్ని తనిఖీ చేశారు.
తనిఖీకి విచ్చేసిన ఐజిపి కి జిల్లా ఎస్పీ , గుడివాడ డి.ఎస్.పి ధీరజ్ వినీల్, సర్కిల్ ఇన్స్పెక్టర్ సోమేశ్వరరావు ఇతర పోలీసు అధికారులు మొక్కలు అందజేసి స్వాగతం పలికారు. తరువాత సిబ్బంది నుండి గౌరవ వందనం స్వీకరించి, సర్కిల్ కార్యాలయం చుట్టుపక్కల ప్రాంతాలను, గదులను పరిశీలించారు. సిబ్బంది పనిచేసే ప్రదేశం ఎల్లవేళలా పరిశుభ్రంగా ఉండాలని తెలిపారు.అనంతరం రికార్డులన్నీటిని సవివరంగా పరిశీలించి రికార్డు నిర్వహణలో ఎప్పటికప్పుడు అప్డేట్ గా ఉంచాలని, కేసుల పరిష్కారంలో జాప్యం



వహించవద్దని సూచించారు. సమస్యలతో పోలీస్ స్టేషన్ను ఆశ్రయించే ప్రజల పట్ల సహానుభూతి ప్రదర్శిస్తూ వారి సమస్యలను చట్ట పరిధిలో విచారణ జరిపి పరిష్కారం అందించేలా చర్యలు చేపట్టాలని తెలిపారు.సర్కిల్ పరిధిలో నేరాల నియంత్రణకు రాత్రిపూట గస్తీని పెంచాలని అలాగే సిబ్బంది సంక్షేమ విషయంలో ప్రత్యేక శ్రద్ధ చూపాలని తెలిపారు.మహిళ భద్రత కోసం



అవగాహన కార్యక్రమాలు పెంచాలని నేరాల నియంత్రణ కు సీసీ కెమెరాల పరివేక్షణ, డ్రోన్ కెమెరాల సర్వలెన్స్ పెంచాలని తెలిపారు.విధులు నిర్వహించే సిబ్బంది యొక్క సంక్షేమానికి పెద్దపేట వేయాలని వారి సమస్యలను తెలుసుకొని తదనుగుణంగా కార్యచరణ రూపొందించాలని పోలీసు అధికారులకు ఆదేశాలు జారీ చేశారు.

# మచిలీపట్నంలో రైల్వే జాబ్ భారీ స్కామ్

## రైల్వే ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు కుచ్చుటోపీ






మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 18:
మచిలీపట్నంలో రైల్వే ఉద్యోగాల పేరిట నిరుద్యోగులకు కుచ్చుటోపీ
ఆలస్యంగా వెలుగులోకి వచ్చింది. అధికార పార్టీకి చెందిన కొందరు వ్యక్తులు రైల్వేలో పని చేస్తున్న ముగ్గురు వ్యక్తుల ద్వారా నిరుద్యోగుల నుండి లక్షల్లో వసూళ్లు చేశారని బాధితులు గంగాభవాని, నాగపద్మ మీడియా ముందుకు వచ్చారు. అయితే తనపై నిరాధార ఆరోపణలు చేశారని టీఆర్టీపీకి చెందిన చిన్నా చిలకలపూడి పీఎస్లో ఫిర్యాదు చేయడం గమనార్హం.

# ఈనెల 21న పెనమలూరు నియోజకవర్గం లోని కృష్ణవేణి డిగ్రీ కళాశాల నందు జాబ్ మేళా..

## -నిరుద్యోగ యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలి

## --- జిల్లా కలెక్టర్ డి.కె.బాలాజీ

మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 18:
ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర నైపుణ్యాభివృద్ధి సంస్థ ఆధ్వర్యంలో, నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాలు కల్పించుటకు గాను ది.21.02.2026 శనివారం నాడు ఉదయం 09:00 గంటలకు
పెనమలూరు నియోజకవర్గం లోని తాడిగడప–పోరంకి 100 అడుగల రోడ్ నందు గల శ్రీ కృష్ణవేణి డిగ్రీ కళాశాల నందు "జాబ్ మేళా" నిర్వహించనున్నట్లు జిల్లా కలెక్టర్ శ్రీ డి.కె.బాలాజీ తెలియజేశారు.ఈ జాబ్ మేళాలో కియా ఇండియా, ఎఫ్టానిక్స్ సిస్టమ్స్ ప్రైవేట్ లిమిటెడ్, యాక్సిస్ బ్యాంక్, ముత్తూట్ ఫైనాన్స్ లిమిటెడ్, జోయాలుక్కాస్ ఇండియా లిమిటెడ్, హెటురో ల్యాబ్స్, టాటా ఎలక్ట్రానిక్స్ లిమిటెడ్, డామినీర్ ఇంటీరియర్స్, ఆస్ట్రాజెన్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్, భారత్ బ్యాంక్ హౌసింగ్ ఫైనాన్సియల్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్, బిగ్ సి మొబైల్స్, బజాజ్ క్యాపిటల్, సంతోష్ ఆటోమోటార్స్ ప్రైవేట్ లిమిటెడ్, జస్ట్ డయల్ లిమిటెడ్, ఎబిసిపాండా సొల్యూషన్స్ ప్రైవేట్ లిమిటెడ్ వంటి 16కు పైగా ప్రముఖ కంపెనీల వారు పాల్గొంటున్నారని జిల్లా నైపుణ్యాభివృద్ధి అధికారి డాక్టర్ . పి.నరేష్ కుమార్ తెలిపారు.ఈ కంపెనీలలో గల ఉద్యోగాలకు టెన్త్, ఇంటర్, ఐటిఐ, డిప్లొమా, డిగ్రీ, బి.టెక్ మరియు పిజి పూర్తిచేసిన 18 నుండి 35 సంవత్సరాల లోపు యువత అర్హులని, ఎంపిక అయిన వారికి మంచి వేతనము మరియు ఇతర సౌకర్యాలతో కూడిన ఉద్యోగ అవకాశాలు కలవని, ఫిబ్రవరి 21న నిర్వహించబోయే జాబ్ మేళాకు హాజరయిన అభ్యర్థులకు ఇంటర్వ్యూలు నిర్వహించడం ద్వారా సదరు ఉద్యోగాలకు ఎంపిక చేయనున్నట్లు తెలిపారు.ఆసక్తి మరియు తగిన అర్హతలు గల అభ్యర్థులు ముందుగా
https://naipunyam.ap.gov.in
వెబ్సైట్ నందు తప్పనిసరిగా తమ పూర్తి వివరాలతో రిజిస్టర్ కావడంతోపాటు, సదరు జాబ్ మేళాకు రెజ్యూమె లతో లేదా బయోడేటా ఫారంలతో పాటు ఆధార్, ఆధార్ కు లింక్ అయిన ఫోన్ నంబర్, పాన్ సర్టిఫికెట్ల జిరాక్సు కాపీలతో రావాలని తెలిపారు. మరిన్ని వివరాలకు



7981368429, 8885159008, 9676708041 నంబర్లను సంప్రదించాలని తెలిపారు.

# ఎమ్మెల్యే సుజనా చౌదరి ని అభినందించిన జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర నాయకులు

మచిలీపట్నం (పెన్ పవర్) పిబ్రవరి 18:
విజయవాడ పశ్చిమ నియోజకవర్గం ఎమ్మెల్యే సుజనా చౌదరి నియోజకవర్గాన్ని ఆదర్శ నియోజకవర్గంగా తీర్చిదిద్దినందుకు జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర అధ్యక్షురాలు వై. నూకానమ్మ ఆధ్వర్యంలో రాష్ట్ర బీసీ నాయకులు మరియు ఉమ్మడి కృష్ణాజిల్లా బిసి నాయకులు బుధవారం మర్యాదపూర్వకంగా కలిసి శాలువా కప్పి ప్రత్యేక అభినందనలు తెలియజేశారు.ఇటీవల రాష్ట్ర ప్రభుత్వం మొత్తం 175 నియోజకవర్గాల్లో మొదటి స్థానాన్ని ఎన్టీఆర్ జిల్లాకి గౌరవాన్ని తీసుకువచ్చి పశ్చిమ నియోజకవర్గాన్ని ఒక దిశ దశగా మార్చిన నాయకుడు పేద ప్రజలకు బిసి బడుగు బలహీన వర్గాల కు ఆశాజ్యోతి గా ప్రజలకు సంక్షేమాన్ని అభివృద్ధి అందించడంలో ప్రథమ స్థానంలో నిలిచినందుకు రాష్ట్రంలోనే నెంబర్ వన్ ఎమ్మెల్యేగా ఎన్నిక కావడం పట్ల జాతీయ బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షురాలు వై. నూకానమ్మ మరియు కృష్ణాజిల్లా బీసీ సంక్షేమ సంఘం అధ్యక్షుడు గూడవల్లి కృష్ణార్జున రావు ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఎమ్మెల్యే సుజనా చౌదరి ని అభినందించిన వారిలో బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు పామర్తి వెంకటేశ్వరరావు, రాష్ట్ర కార్యదర్శి కాలేపు.సూరిబాబు, గారు అధ్యక్షులు బొర్రా కాశీ విశ్వేశ్వరరావు,పెడన నియోజకవర్గ అధ్యక్షులు వీరంకి శ్రీనివాసరావు, గూడూరు మండల అధ్యక్షులు సిరివెళ్ల సుబ్రహ్మణ్యం, పెడన మండల అధ్యక్షులుమట్టా. వెంకటేశ్వరరావు, కృత్తివెన్ను మండల అధ్యక్షులు రామకృష్ణ, బంటుమిల్లి మండల అధ్యక్షులు కట్టా. శేషుబాబు, జిల్లా నాయకులు మురళి పణి, వేముల వెంకటప్రసాద్, బెల్లంకొండ లక్ష్మణ్ తదితరులు పాల్గొన్నారు








# ఉపవాస దీక్షాపరులకు పవిత్ర రంజాన్ మాస ప్రారంభ శుభాకాంక్షలు: ప్రత్తిపాటి

## ప్రతి ముస్లింకు అంతులేని శాంతి, ఆనందం, ఆరోగ్యం అల్లా అందించాలి.

## ముస్లింల కుటుంబాల్లో దయ, కరుణ. సహనం, ప్రేమ దీపాలు వెలగాలి.

చిలకలూరిపేట రూరల్, పెన్ పవర్, ఫిబ్రవరి 18 : చిలకలూరిపేట : ముస్లింలకు అత్యంత పవిత్రమైన మాసం రంజాన్. ఈ మాసం యొక్క ఉపవాస దీక్షలు నేటి నుంచి ప్రారంభం అవుతున్నందున అత్యంత నియమనిష్టలతో ఉపవాస దీక్షలు చేపట్టే ముస్లిం సోదర, సోదరీమణులకు నా హృదయపూర్వక శుభాకాంక్షలు తెలియచేస్తున్నాను. ఈ రంజాన్ పవిత్ర మాసం ప్రతి ముస్లిం కుటుంబంలో దయ, కరుణ, సహనం, ప్రేమ అనే దీపాలను వెలిగించాలని, ప్రతి ముస్లింకు అంతులేని శాంతి. ఆనందం, ఆరోగ్యం అందించాలని అల్లాహ్ ను వేడుకుంటున్నాను.
రంజాన్ ఉపవాస దీక్షలు 31 ఏళ్ల తర్వాత ఫిబ్రవరిలో ప్రారంభం కానుండటం విశేషమనే చెప్పాలి. 1995లో ఫిబ్రవరి 1న రంజాన్ మాసం ప్రారంభమైంది. మరలా ఇన్నేళ్ల తర్వాత 2026 ఫిబ్రవరిలో నేటి (19వ తేదీ) నుంచి రంజాన్ దీక్షలు ప్రారంభం కానున్నాయి. నెలవంక దర్శనం తర్వాత ప్రపంచవ్యాప్తంగా ఉన్న ముస్లింలు రంజాన్ ఉపవాస దీక్షలకు సిద్ధమవుతారు. ముస్లిం మత విశ్వాసాల ప్రకారం రంజాన్ మాసంలో విధిగా ఉపవాస దీక్షలు పాటించాలి. ఈ దీక్షా సమయంలో సూర్యోదయం నుంచి సూర్యాస్తమయం వరకు వారు పచ్చి మంచినీరు కూడా తీసుకోకుండా, ఎంతో కఠినంగా దీక్షను ఆచరిస్తారు. ఉపవాస ప్రారంభానికి ముందు తెల్లవారుజామున తీసుకునే ఆహారాన్ని సెహ్రీ అని, సూర్యాస్తమయం తర్వాత భుజించే ఆహారాన్ని ఇఫ్తార్ గా పరిగణిస్తారు. ఇస్లాం ధర్మం ప్రకారం ఉపవాసం ఉండాలనే నిబంధన ఉన్నప్పటికీ అనారోగ్య సమస్యలతో బాధపడేవారికి ఇందులో మినహాయింపు ఉంది.

**దాన ధర్మాలకు పెట్టింది పేరు రంజాన్ మాసం..**

రంజాన్ పుణ్య మాసం దాన ధర్మాలకు పెట్టింది పేరనే చెప్పాలి. ముస్లింలు తమ సంపాదనలో కొంత భాగాన్ని పేదలకు దానమివ్వాలనే నిబంధన ఇస్లాంలో ఉంది. దీన్నే జకాత్ అంటారు. ఈ పవిత్ర మాసంలో ముస్లింలు ఖురాన్ పఠనానికి, సామూహిక ప్రార్థనలకు ఎక్కువ సమయం కేటాయిస్తారు. నెలరోజుల ఉపవాస దీక్ష అనంతరం జరుపుకునే 'ఈద్ ఉల్ ఫితర్' పండుగనే రంజాన్ గా ఘనంగా, మిక్కిలి సంతోషంతో జరుపుకుంటారు." అని మాజీమంత్రి ప్రత్తిపాటి ఒక ప్రకటనలో తెలియచేశారు.



# కోటప్పకొండ తిరునాళ్ల నిర్వహణలో అధికార యంత్రాంగం పూర్తిగా వైఫల్యం

**కోటప్పకొండ లో తిరునాళ్లలో మద్యం అమ్మకాలు, చిరు వ్యాపారుల దగ్గర మామూళ్ల అక్రమ దందా కూటమి ప్రభుత్వ పనితీరుకు నిదర్శనం**

**రొంపిచర్ల మండలం వి ప్పర్లలో క్యాసినో ఏర్పాట్లతో గ్రామాల్లో కలుషిత వాతావరణం-క్యాసినో ఏర్పాటుతో కోట్ల రూపాయల అక్రమార్జనకు పాల్పడిన కూటమి నాయకులు**

**సంపాదనే ధ్యేయంగా కోటప్పకొండ తిరునాళ్లు నిర్వహించిన అరవింద్ బాబు**

**వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి చెందిన గోనెపూడి ప్రభ వద్ద లాఠీ చార్జికి రూరల్ ఎస్సై పూర్తి బాధ్యత వహించాలి-భవిష్యత్తులో రూరల్ ఎస్సై పై చర్యలు తప్పవు**

**ప్రకాశం జిల్లా కు చెందిన యువకుడి దుర్మరణం కోటప్ప కొండ తిరుణాలకు మాయనిమచ్చ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ పల్నాడు జిల్లా వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి**

నరసరావుపేట పెన్ పవర్ ప్రతినిధి ఫిబ్రవరి 18: పల్నాడు జిల్లా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్ డాక్టర్ గోపిరెడ్డి శ్రీనివాస్ రెడ్డి బుధవారం నిర్వహించిన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ చేసిన కామెంట్స్.

గత 40 - 50 సంవత్సరాల లో కోటప్పకొండ తిరుణాల లో ఈ సంవత్సరం జరిగినంత ఘోర వైఫల్యం ఎప్పుడు జరగలేదు అన్నారు. కొత్త కొత్త ప్రయోగాలు చేస్తూ అధికారులు సమన్వయం లోపంతో ఎవరి సలహాలు సూచనలు తీసుకోకపోవడంతో, భక్తులు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. మొట్టమొదటి తప్పిదం బస్టాండ్ ఒక కిలోమీటర్ అవతల ఏర్పాటు చేయడం అన్నారు. పెద్ద వయసు ఉన్న వృద్ధులు, మహిళలు, పిల్లలు కిలోమీటర్ దాకా నడిచి వెళ్లి బస్సులు ఎక్కాల్సిన దుస్థితి వచ్చిందన్నారు. బస్సు దిగిన వద్ద నుంచి కొండపైకి బస్సులు ఎందుకు నడపలేదు అనేది ఆశ్చర్యకరమైన విషయం అనిచెప్పారు. తిరునాళ్ల సందర్భంగా లక్ష 25 వేల మంది కోటప్పకొండకు వస్తే 80 వేల మంది ఈ బస్సు స్టాండ్ ను ఉపయోగిస్తారు, అయితే ఈ 80 వేల మంది అనేక రకాలుగా ఇబ్బందులు ఎదుర్కోవటం జరిగిందన్నారు.

బస్సులు ఎక్కడానికి కిలోమీటర్ నడవాల్సిన పరిస్థితి ఈ కిలోమీటర్ పొడుగునా ఎక్కడ తాగడానికి మంచి నీళ్లు కూడా లేకపోవడంతో భక్తులు అనేక రకాలుగా ఇబ్బందులు పడ్డారన్నారు. మెట్ల మార్గం మీద వెళ్లే భక్తులకు ఎటువంటి వసతి కల్పించకపోవడం వల్ల మెట్ల మార్గంలో ఏర్పడిన రద్దీ వల్ల చివరికి ఒక చిన్న పాప ఊపిరాడని పరిస్థితికి వెళ్లడం బాధాకరమైన విషయం అని తెలియజేసారు. కనీసం మంచినీళ్లు కూడా భక్తులకు మెట్ల మార్గంలో ఏర్పాటు చేయకపోవడం దారుణమైన విషయం అని చెప్పారు. ట్రాఫిక్ జామ్ తో ఎప్పుడైతే ఘాట్ రోడ్ బ్లాక్ అయిపోయిందో, మెట్ల మార్గం గుండా వెళ్ళమని అధికారులు ఇచ్చిన సలహాతో మెట్ల మార్గంలో తీవ్రమైన రద్దీ ఏర్పడి భక్తులు తీవ్ర ఒత్తిడికి లోనయ్యారన్నారు.

ఎన్నో సంవత్సరం నుంచి కోటప్పకొండకు తరలి వస్తున్న భక్తులు ఇంత దారుణమైన పరిస్థితులు ఎప్పుడూ చూడలేదని భక్తులు చెప్పుకుంటున్నారు అని చెప్పారు. గత 50 -60 సంవత్సరాల కాలంలో రంగులరాట్నం లేకుండా, స్టాల్స్ అన్నీ లేకుండా తిరణాల్ల జరగడం ఇదే మొదటిసారి అన్నారు. ప్రైవేట్ స్థలంలో ఎమ్మెల్యే కి, ఎమ్మెల్యే అనుచరులకు ఏం పని ఆ స్థల యజమానుల స్థలాలు లీజు కి ఇచ్చుకుంటూ ఉంటారు, వాళ్లకు అదే ఆదాయ మార్గం అక్కడ సంవత్సరం పొడుగునా పంటలు పండవు కాబట్టి కౌలు మేర డబ్బులు తిరుణాల సందర్భంగా వాళ్లకు వస్తాయి వాటికి కూడా గండి కొట్టే పని ఎమ్మెల్యే చేయడం దారుణం అన్నారు. అక్కడికి వెళ్లి డబ్బులు ఎందుకు కలెక్ట్ చేయాలి, వారికి ఏమి సంబంధం అని సూటిగా ప్రశ్నించారు. ఆఖరికి తిరుణాళ్లలో చిన్నచిన్న బండ్లు పెట్టుకొని చిన్న చిన్న చిరు వ్యాపారాలు చేసుకునే వ్యాపారస్తులు వద్ద కూడా రూ.1000 నుంచి 2000 రూపాయలు వసూలు చేశారు ఇది చాలా దారుణమైన విషయం అని చెప్పారు. ఈ డబ్బుల కలెక్షన్లో కూడా టిడిపి నాయకుల్లో మూడు గ్రూపులు ఒక గ్రూపుని మించి ఇంకొక గ్రూపు దాదాగిరి చేసి డబ్బులు వసూలు చేశారు ఇంత దారుణమైన పరిస్థితులు కోటకొండలో ఎప్పుడు నెలకొనలేదు అని చెప్పారు. మా వైసిపి హయాంలో పంచాయతీ వాళ్లకు కూడా మీరు ఎక్కడ ఎవరి వద్ద డబ్బులు వసూలు చేయొద్దని క్లియర్ గా ఇన్స్ట్రక్షన్స్ ఇచ్చి ఎవరి దగ్గర డబ్బులు కలెక్ట్ చేయకుండా చూశామన్నారు.

కానీ ఈ కూటమి ప్రభుత్వ హయాంలో చిరు వ్యాపారస్తుల ను కూడా వదిలిపెట్టకుండా డబ్బులు వసూలు చేశారు, ఇంతకంటే దారుణమైన విషయం ఇంకొకటిలేదన్నారు.

కోటప్పకొండ తిరుణాళ్లలో మద్యం ఏరులై పారింది, చివరకు హోంగార్డు కూడా మద్యం అమ్మటం, వీడియోలు ద్వారా పట్టు పడటం చూస్తుంటే, ఎంత ధైర్యం ఉంటే తిరణాళ్లలో ఓపెన్ గా స్టాల్స్ పెట్టి మరి మద్యం అమ్ముతారు,

దీన్ని బట్టి ఈ ప్రభుత్వ పనితీరు ప్రజలు అర్థం చేసుకుంటున్నారు. సి. ఎమ్ కోటప్పకొండ వంటి పవిత్ర పుణ్య స్థలంలో కూడా మద్యం అమ్మండి, మాకు రాబడే ముఖ్యం, ఎక్కడ ఏమిటి అనేది చూసుకోవద్దు అన్నట్టుగా

దేవాలయాల వద్ద కూడా ప్రభుత్వం చేస్తున్న మద్యం అమ్మకాలు చూస్తుంటే ప్రజలు అసహ్యించుకుంటున్నారు అని హితవుపలికారు. ఎస్పీ ఈ మద్యం అమ్మకాల వెనక హోంగార్డే కాకుండా ఎవరెవరున్నారో విచారణ చేసి వారి మీద చర్యలు తీసుకోవాలని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ తరఫున డిమాండ్ చేస్తున్నాం అని చెప్పారు. అదేవిధంగా రొంపిచర్ల మండలం విప్పర్ల గ్రామంలో పోలీసులు అంతా తిరుణాల కార్యక్రమంలో ఉంటే విప్పర్ల గ్రామంలో మటుకు క్యాసినో పెట్టి, కాసినో ఎలా ఉంటుందో ఈ గ్రామాల్లో కూడా ప్రజలకు చూపిస్తున్నారు ఇంత దారుణం ఇంకెక్కడయినా వుందా అన్నారు.

కోటప్పకొండ తిరుణాలలో అడుగడుగునా ట్రాఫిక్ జామ్, మూడు రోజుల ముందే బస్టాండ్ ఏర్పాటు, బస్టాండ్ స్థలం కరెక్ట్ కాదు, లింక్ రోడ్లు బాగు చేయమని చెప్పాము, కానీ ఎవరు సూచనలు ఇచ్చినా అధికారులు గాని, ప్రజా ప్రతినిధి గాని పట్టించుకునే పాపానపోలేదన్నారు. ఈ ప్రభుత్వం ఏర్పాడి రెండు సంవత్సరాల అయినప్పటికీ ఇప్పటివరకు కోటప్పకొండ దేవస్థానానికి కమిటీ ఎందుకు ఏర్పాటు చేయలేకపోయారు. పాతూరు శివాలయం ఇసపాలెం వంటి చిన్న చిన్న దేవాలయాలకు కూడా కమిటీలు వేసిన మీరు కోటప్పకొండకు కమిటీ ఎందుకు వేయలేదు అని సూటిగా ప్రశ్నించారు. కమిటీ ఏర్పడి ఉంటే వారు భక్తులకు ఎటువంటి



ఇబ్బందులు లేకుండా చూసే అవకాశం ఉంటుందని చెప్పారు. మీకు పరిపాలన చేతకాదని ఎమ్మెల్యే ను తీవ్రంగా విమర్శించారు. ఈ సంవత్సరం తిరణాళ్ల సందర్భంగా దేవాలయానికి కోటి 90 లక్షల నిధులు వచ్చాయి సంతోషమే, గత సంవత్సరం కూడా కోటి 75 లక్షలు వచ్చాయి. ఈ సంవత్సరం కోటి 90 లక్షల నిధులు వచ్చినాయి అయితే ఈ డబ్బును మీరు కోటప్పకొండ అభివృద్ధికి ఖర్చు చేస్తున్నారా, కోటప్పకొండలో గత రెండు సంవత్సరాల నుంచి ఒక బాత్రూమ్లు నిర్మించడం తప్ప ఒక అభివృద్ధి కార్యక్రమం కూడా చేసిన పాపాన పోలేదని, ఈ వచ్చిన డబ్బంతా ఏం చేస్తున్నారని ప్రశ్నించారు.

అదేవిధంగా కోటప్పకొండ దేవాలయాల ఈఓ కాంట్రాక్టర్ అవతారం ఎత్తి లక్షల రూపాయలు చేతులు మారుస్తున్నాడని, దీంట్లో ఎమ్మెల్యే కి కూడా వాటాలు ఇస్తూ కాంట్రాక్టులన్ని తనే చేస్తున్నాడని విమర్శించారు. కోటప్పకొండ దేవాలయ ఉద్యోగస్తులకు ఇవ్వటానికి జీతాలకు కూడా డబ్బులు లేకుండా చేశారని, కోటప్పకొండ లో రెండు కోట్ల రూపాయల ఫిక్స్డ్ డిపాజిట్ లను జీతాల కోసం మార్చడం జరిగిందన్నారు. గత 30 సంవత్సరాలుగా ఇటువంటి పరిస్థితి ఎప్పుడు జరగలేదని, కోటప్పకొండ నిధులు అన్నిటిని ఖాళీ చేశారని, ఈ ఆదాయంపై ఖచ్చితంగా ఆడిట్ జరగాలని ఈ సందర్భంగా అయన డిమాండ్ చేశారు. భక్తులందరికీ లడ్డూ ప్రసాదం ఇస్తామని లక్ష 25 వేల లడ్లు తయారు చేశారు, కానీ కేవలం 30 వేల మందికి మాత్రమే లడ్లు ఇచ్చారని ఈ మిగిలిన లడ్డులు కూడా పక్కదారి పట్టించే కార్యక్రమం చేశారని ఇది చాలా దారుణమైన విషయం, అని అదేవిధంగా ప్రకాశం జిల్లాకు చెందిన ఒక యువకుడు కాలువలో కొట్టుకుపోయినా ప్రభుత్వ యంత్రాంగం స్పందించలేదని డిజాస్టర్ మేనేజ్మెంట్ ఫైర్ డిపార్ట్మెంట్ (ఎండీఫ్) దళాలు ఏం చేస్తున్నాయని, ఒక మనిషి కాలువలో పడి కొట్టుకుపోతున్న మీరందరూ ఏం చేస్తున్నారని ఇంతకంటే ఘోరమైన సంఘటన లేదని గత 30 సంవత్సరాలు ఇటువంటి ఘోరమైన సంఘటనలు కోటప్పకొండలో ఎప్పుడు జరగలేదని,

కోటప్పకొండ వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీకి చెందిన ఏకైక ప్రభ గోనపూడి గ్రామానికి సంబంధించినదని, ఆ ప్రభ దగ్గర ప్రజలు, వైయస్సార్ కాంగ్రెస్ పార్టీ అభిమానులు ఎవరు ఉండకూడదని ఉద్దేశంతో రూరల్ ఎస్సై అక్కడ లాఠీచార్జి జరిపారని వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభలు కోటప్పకొండ తిరుణాళ్లకు రాకూడదా, ఇదెక్కడి అన్యాయమని, ఈ లాఠీచార్జికి రూరల్ ఎస్సై ఖచ్చితంగా బాధ్యత వహించాలని, ఇతన్ని భవిష్యత్తులో మేము అధికారంలో వచ్చిన తర్వాత ఎట్టి పరిస్థితులను వదిలిపెట్టే పరిస్థితి ఉండదని, ఎవరైతే వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీ ప్రభలను కోటప్పకొండ క్షేత్రానికి రాకుండా అడ్డుకున్నారో ఆ గ్రామాల ప్రజలకు కూడా భవిష్యత్తులో ఇదే విధమైనటువంటి చర్యలు జరుగుతాయన్నారు. అప్పుడు మీరు బాధపడినా ప్రయోజనం లేదని హెచ్చరించారు. ఇది మంచి పద్ధతి కాదు ఇప్పటికైనా రూరల్ ఎస్సై పద్ధతి మార్చుకోండి, తిరుణాలకు విరుద్ధంగా సాంప్రదాయాల విరుద్ధంగా చేసిన ఈ కార్యక్రమాల మీద ఖచ్చితంగా డిజిటల్ బుక్ లో మీ పేరు నమోదు చేస్తాం, తప్పనిసరిగా చర్యలు తీసుకుంటాం,

తిరుణాళ్ల నిర్వహణలో ఈ ప్రభుత్వం యంత్రాంగం పూర్తిగా ఘోరంగా విఫలమైందన్నారు. కొత్తగా వచ్చిన అధికారులకు డైరెక్షన్ ఇచ్చే ప్రజాప్రతినిధి, చీపురు పట్టుకొని వూడిస్తే తిరునాళ్ల అయిపోతుంది అనుకుంటున్నాడు తప్ప అధికారులకు ఎటువంటి డైరెక్షన్ ఇచ్చిన పాపాన పోలేదు ఇది మేము తిరునాళ్ళ ముందు కూడా చెప్పాము తిరుణాళ్ల ఏర్పాట్లలో ప్రజా ప్రతినిధి పూర్తిగా వైఫల్యం చెందాడు. అధికారులకి ప్రజాప్రతినిధులకు ఎక్కడ అవగాహన లేదు, కోఆర్డినేషన్ లేదు, వీరి వైఖరి వల్ల భక్తులు తీవ్రమైన ఇబ్బందులకు గురి అయ్యారు. అదేవిధంగా కోటప్పకొండ తిరుణాళ్లలో మందు అమ్ముకునే కార్యక్రమం, అక్కడి స్థలాలు వారి అనుచరులకు దోచిపెట్టడం, తిరణాలకు వచ్చిన చిన్న చిన్న వ్యాపారుల వద్ద అధికార పార్టీ నేతలు మామూలు వసూలు చేయడం, తిరణాళ్లలో పోలీసు అధికారులు బిజీగా ఉంటే విప్పర్ల గ్రామంలో క్యాసినో నడపటం, ఆ క్యాసినో మీద ఐదు, ఆరు కోట్లు అధికార పార్టీ వాళ్లు దోచుకునే కార్యక్రమం చేశారు, ఇంతకంటే దారుణం ఇంకెక్కడ ఉండదని, ఎమ్మెల్యేకు ఎక్కడ పడితే అక్కడ సంపాదన కావాలని, సంపాదన లేకపోతే నేను బతకలేను అనే స్థాయికి వచ్చాడని, కోటప్పకొండ తిరుణాళ్ల కూడా అవినీతిమయంతో, అక్రమాలతో, దందాలతో నడిచింది అనేది వాస్తవం అని ఈ వైఫల్యాలకు ప్రజాప్రతినిధులు, అధికారులు పూర్తిగా బాధ్యత వహించాలని ఈ సందర్భంగా తెలియజేశారు

# బాపట్ల జిల్లా రైతాంగానికి ఊరట

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 18:

- రైతు ప్రభుత్వమని మరోసారి నిరూపితమైంది
- శనగలకు క్వింటాకు రూ.5,875 కనీస మద్దతు ధర
- శనగలు మార్క్ఫెడ్ ద్వారా కొనుగోలుకు ప్రభుత్వ ఆదేశం
- రైతు సేవా కేంద్రాల ద్వారా త్వరలో కొనుగోలు
- సీఎం చంద్రబాబు వ్యవసాయ మంత్రి అచ్చెన్న కు ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి
- బర్లీ పొగాకు కు ప్రత్యామ్నాయంగా అత్యధికంగా శనగల సాగు-గతంలో బర్లీ పొగాకు రైతులను ఆదుకున్న ప్రభుత్వం

బర్లీ పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగల సాగు చేసిన బాపట్ల జిల్లా రైతాంగానికి రాష్ట్ర ప్రభుత్వం ఊరట కల్పించింది. మార్కెట్లో ధరలు పడిపోవడంతో ఆందోళన చెందిన రైతులను ఆదుకునేందుకు ప్రభుత్వం కనీస మద్దతు ధర (మీస్రా)తో కొనుగోలు చేయాలని నిర్ణయించింది. క్వింటాకు రూ.5,875 ధరను నిర్ణయిస్తూ మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో రైతు సేవా కేంద్రాల ద్వారా శనగలు కొనుగోలు చేయాలని ఆదేశాలు జారీ చేసింది.

సీఎం దృష్టికి సమస్యను తీసుకెళ్లిన ఎమ్మెల్యే ఏలూరి

నల్లబర్లీ పొగాకు నిషేధం నేపథ్యంలో అత్యధికంగా రైతులు శనగ సాగు చేశారని, దిగుబడుల సమయంలో ధరలు పడిపోతుండటంతో రైతులు తీవ్ర ఆందోళనకు గురవుతున్నారని ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు దృష్టికి తీసుకెళ్లారు. రైతుల పరిస్థితిని వివరించి తక్షణ చర్యలు తీసుకోవాలని విజ్ఞప్తి చేశారు. దీనిపై స్పందించిన ప్రభుత్వం వెంటనే కొనుగోలు నిర్ణయం తీసుకోవడం విశేషం.



రైతు సేవా కేంద్రాల ద్వారా కొనుగోలు

ప్రభుత్వ నిర్ణయం మేరకు త్వరలోనే రైతు సేవా కేంద్రాల ద్వారా శనగల కొనుగోలు ప్రక్రియ ప్రారంభం కానుంది. మార్క్ఫెడ్ ఆధ్వర్యంలో పారదర్శకంగా కొనుగోళ్లు నిర్వహించి రైతులకు నేరుగా చెల్లింపులు జరపనున్నారు. దీంతో మధ్యవర్తుల ఆధారాన్ని తగ్గించి రైతులకు న్యాయమైన ధర లభించనుంది.

పొగాకు రైతులకు ఆదరణ అదే దిశలో శనగ రైతులకు మద్దతు

గతంలో పొగాకు రైతులు ఇబ్బందులు ఎదుర్కొన్న సమయంలో కూడా ప్రభుత్వం ఆదుకున్న సంగతి తెలిసిందే. అదే విధంగా ఇప్పుడు బర్లీ పొగాకుకు ప్రత్యామ్నాయంగా శనగలు సాగు చేసిన రైతులకు కూడా భరోసా కల్పించడం ద్వారా ప్రభుత్వం రైతు పక్షపాతి అనే విషయాన్ని మరోసారి నిరూపించుకుందని ఎమ్మెల్యే పేర్కొన్నారు.

ధన్యవాదాలు తెలిపిన ఎమ్మెల్యే ఏలూరి

ప్రభుత్వ నిర్ణయంపై ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు రైతాంగం తరఫున ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, వ్యవసాయ శాఖ మంత్రి కింజారపు అచ్చెన్నాయుడు కు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. రైతుల శ్రమకు తగిన గౌరవం లభించేలా ప్రభుత్వం తీసుకున్న ఈ నిర్ణయం రైతులకు ఎంతో ఉపశమనాన్ని కలిగిస్తుందని పేర్కొన్నారు. గతంలోనూ నల్ల బర్లీ పొగాకు రైతులను ఆదుకొని ప్రభుత్వం అండగా నిలిచిందని సందర్భంగా ఎమ్మెల్యే ఏలూరి గుర్తు చేశారు.

రైతులకు భరోసా ధర స్థిరీకరణే లక్ష్యం

మార్కెట్లో ధరల హెచ్చుతగ్గుల వల్ల రైతులు నష్టపోకుండా ఉండేలా ధర స్థిరీకరణ చర్యలు చేపట్టడం ప్రభుత్వ లక్ష్యమని ఎమ్మెల్యే ఏలూరి పేర్కొన్నాయి. శనగల కొనుగోలు నిర్ణయం అమలులోకి రావడంతో బాపట్ల జిల్లా రైతాంగంలో హర్షం వ్యక్తమవుతోంది.

# పార్లమెంట్ అనుబంధ సంఘాలపై టీడీపీ కసరత్తు

**-కేంద్ర కార్యాలయంలో ఎమ్మెల్యేల భేటీ -ఫోన్లో మంత్రులతో మాట్లాడిన ఎమ్మెల్యేలు**

**-సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాలకు ప్రాధాన్యం**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 18:



పార్లమెంట్ అనుబంధ సంఘాల నియామకాలపై తెలుగుదేశం పార్టీ కసరత్తు ప్రారంభించింది. బుధవారం మంగళగిరిలోని కేంద్ర టీడీపీ కార్యాలయంలో ఎమ్మెల్సీ చిరంజీవి,ఎమ్మెల్యేలు ఏలూరి సాంబశివరావు, నక్క ఆనంద్ బాబు , బిఎన్ విజయ్ కుమార్ , నరేంద్ర వర్మ , ఎం ఎం కొండయ్య, బాపట్ల పార్లమెంట్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు సలగల రాజశేఖర్ బాబు, నక్కల రాఘవ లు సమావేశమై విస్తృతంగా చర్చించారు. అలాగే మంత్రులు అనగాని సత్యప్రసాద్, గొట్టిపాటి రవి కుమారులతో ఫోన్లో మాట్లాడారు. సామాజిక న్యాయం పాటిస్తూ అన్ని వర్గాలకు సముచిత ప్రాధాన్యం కల్పించే దిశగా చర్యలు తీసుకోవాలని నిర్ణయించారు. అనుభవం, సామర్థ్యం, ప్రాంతీయ సమతుల్యతతో పాటు సామాజిక సమీకరణను పరిగణనలోకి తీసుకోవాలని వారు అభిప్రాయపడ్డారు.పార్టీ వ్యవస్థాపక సిద్ధాంతాలకు అనుగుణంగా సామాజిక న్యాయం పాటిస్తూ బీసీ, ఎస్సీ, ఎస్టీ, మైనార్టీ వర్గాలతో పాటు మహిళలకు కూడా తగిన ప్రాధాన్యం కల్పించాలనే అంశంపై ఏకాభిప్రాయం వ్యక్తమైంది. ఈనెల 22 న తుది జాబితాపై అందించేలా చర్యలు తీసుకోవాలని జోన్ ఇంచార్జ్ ఎమ్మెల్సీ చిరంజీవి పేర్కొన్నారు.

# ఫిబ్రవరి 22 ఆదివారం బాపట్ల పార్లమెంట్ నూతన కార్యాలయానికి ఘనంగా శంకుస్థాపన

**- ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మరియు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు వెల్లడి.**

పెన్ పవర్ బ్యూరో బాపట్ల ఫిబ్రవరి 18

బాపట్ల పట్టణంలోని తెలుగుదేశం పార్టీ కార్యాలయంలో బుధవారం నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మరియు బాపట్ల పార్లమెంట్ అధ్యక్షులు, బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు విలేకరుల సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా వారు పార్టీ భవిష్యత్తు ప్రణాళికలు మరియు నూతన కార్యాలయ నిర్మాణ వివరాలను వెల్లడించారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మాట్లాడుతూ.. బాపట్ల పార్లమెంట్ నియోజకవర్గ పరిధిలో పార్టీ కార్యకలాపాలను మరింత బలోపేతం చేసేందుకు, కార్యకర్తలకు నిత్యం అందుబాటులో ఉండేలా ఒక అత్యాధునిక నూతన కార్యాలయాన్ని నిర్మించ తలపెట్టినట్లు తెలిపారు. ఈ నెల అనగా ఫిబ్రవరి 22వ తేదీన బాపట్ల నియోజకవర్గం వెదుళ్ళపల్లి భదిరుల ఆశ్రమ పాఠశాల ప్రక్కన బాపట్ల పార్లమెంట్ నూతన కార్యాలయానికి అత్యంత వైభవంగా శంకుస్థాపన చేయబోతున్నామని ఆయన అధికారికంగా ప్రకటించారు. ఈ శంకుస్థాపన కార్యక్రమంలో భూమి పూజ చేయడానికి బాపట్ల జిల్లా ఇన్ ఛార్జ్ మంత్రివర్యులు, గృహ నిర్మాణ శాఖ, సమాచార పౌర సంబంధాల శాఖ మంత్రివర్యులు కొలుసు పార్థసారథి గారు,రాష్ట్ర రెవిన్యూ శాఖ మంత్రివర్యులు అనగాని సత్యప్రసాద్ ,రాష్ట్ర విద్యుత్ శాఖ మంత్రివర్యులు గొట్టిపాటి రవి కుమార్ ,పర్చూరు ఎమ్మెల్యే ఏలూరి సాంబశివరావు ,వేమూరు ఎమ్మెల్యే నక్కా ఆనంద్ బాబు ,చీరాల ఎమ్మెల్యే మద్దులూరి మాల కొండయ్య ,సంతనూతలపాడు ఎమ్మెల్యే బి.యన్.విజయ్ కుమార్ ముఖ్య అతిథులుగా విచ్చేయనున్నారని,అదే రోజు బాపట్ల పార్లమెంట్ కమిటీల ప్రమాణ స్వీకారం కార్యక్రమం కూడా జరుగుతుందని బాపట్ల నియోజకవర్గ ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు తెలిపారు.ఈ శంకుస్థాపన మహోత్సవాన్ని పురస్కరించుకుని నియోజకవర్గంలోని ప్రతి కార్యకర్త, నాయకులు పెద్ద ఎత్తున తరలివచ్చి ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని ఎమ్మెల్యే వేగేశన నరేంద్ర వర్మ రాజు మరియు బావుడా చైర్మన్ సలగల రాజశేఖర్ బాబు పిలుపునిచ్చారు.



# ఏపీలో మరో 9 ఎయిర్ పోర్టులు

**అమరావతి, ఫిబ్రవరి 18, పెన్ పవర్:**
ఏపీ ప్రజలకు శుభవార్త. రాష్ట్రంలో మరిన్ని జిల్లాలకు విమాన కనెక్టివిటీ భవిష్యత్తులో ఏర్పడనుంది. దీని వల్ల రాష్ట్రంలోని ఏ మూలకైనా సులువుగా చేసుకోవచ్చు. అలాగే సరుకు రావాణా కూడా వేగంగా జరుగుతుంది. ఈ మేరకు తొమ్మిది ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి రాష్ట్ర ప్రభుత్వం ప్రణాళికలు సిద్ధం చేసింది.ఏపీలోని కూటమి సర్కార్ ప్రజా రవాణా, సరకు రవాణాను రాష్ట్రంలో మెరుగుపర్చేందుకు ప్రయత్నిస్తోంది. ప్రయాణాన్ని వేగవంతం చేయడం, సరుకు రవాణాలో వేగం పెంచేందుకు ప్రణాళికలు రచిస్తోంది. అందులో భాగంగా రాష్ట్రంలో కొత్త ఎయిర్‌పోర్ట్‌ల నిర్మాణానికి శ్రీకారం చుడుతోంది. ప్రస్తుతం రాష్ట్రంలో ఆరు ఎయిర్‌పోర్ట్‌లు ఉండగా.. ఈ ఏడాదిలో మరో ఎయిర్‌పోర్ట్ అందుబాటులోకి వస్తుంది. దీంతో మొత్తం ఏడు ఎయిర్‌పోర్ట్‌లు ఉండనున్నాయి. అయితే రాష్ట్రవ్యాప్తంగా అన్ని జిల్లాలకు విమాన కనెక్టివిటీని తెచ్చేందుకు మరో 9 ఎయిర్‌పోర్టుల నిర్మాణానికి కేంద్ర సహకారంతో రాష్ట్ర ప్రభుత్వం ముందడుగు వేసింది. ఈ మేరకు ప్లాన్లు రూపొందిస్తోంది. ఇందుకోసం రూ.6,417 కోట్లతో ప్రతిపాదనలను సిద్ధం చేసింది.ఏపీలో మరో 9 కొత్త ఎయిర్‌పోర్ట్‌లకు ప్రణాళికలు రూపొందించారు. వీటి కోసం రూ.6,417 కోట్ల ఖర్చు అవుతుందని అంచనా వేశారు. కేంద్ర ప్రభుత్వంతో భాగస్వామ్యమై వీటిని నిర్మించేందుకు ప్రణాళికలు రూపొందించారు. ప్రస్తుతం విశాఖపట్నం, విజయవాడ, రాజమండ్రి, తిరుపతి, కర్నూలు, కడపలో విమానాశ్రయాలు అందుబాటులో ఉండగా.. మరికొద్ది నెలల్లో భోగాపురం ఎయిర్‌పోర్ట్ ప్రారంభించనున్నారు. రాష్ట్రంలోని ప్రధాన నగరాల్లో వీటిని నిర్మించేందుకు ప్లాన్ రూపొందించింది. ఇవి అందుబాటులోకి వస్తే రాష్ట్రంలోని ఎక్కడినుంచి ఎక్కడికైనా వెంటనే చేసుకోవచ్చు. దీని వల్ల సరుకు రవాణా పెరిగే స్థానికులకు ఉద్యోగ, ఉపాధి అవకాశాలు లభిస్తాయి.

**ఎక్కడెక్కడంటే..?**

నెల్లూరు జిల్లా దగదర్తి దగ్గర ఎయిర్‌పోర్ట్ నిర్మించనున్నారు. ఇందుకోసం రూ.916 కోట్లు అవసరమవుతుందని అంచనా వేశారు. ఇప్పటికే భూసేకరణ పనులు కూడా మొదలయ్యాయి. త్వరలోనే టెండర్లను పిలిచి పనులు ప్రారంభించనున్నారు.-చిత్తూరు జిల్లా కుప్పంలో ఎయిర్‌పోర్ట్ కోసం 444 ఎకరాల భూమిని సేకరించనున్నాయి. ఈ విమనాశ్రయం నిర్మాణానికి రూ.1,142 కోట్లు అవసరమవుతాయని-రాజధాని అమరావ తి, శ్రీకాకుళంలో ఎయిర్‌పోర్ట్‌లద

నిర్మాణానికి ప్లాన్ వేశారు. అమరావతి ఎయిర్‌పోర్ట్‌కు రూ.వెయ్యి కోట్లు, శ్రీకాకుళంలో విమానాశ్రయ నిర్మాణానికి రూ.650 కోట్ల వ్యయం అవ్వనుంది.కాకినాడ జిల్లా తుని-అన్నవరం మధ్య, పశ్చిమ గోదావరి జిల్లా తాడేపల్లి గూడెం, పల్నాడు జిల్లాలోని నాగార్జున సాగర్, ప్రకాశం జిల్లా ఒంగోలు, అనంతపురం జిల్లాల్లో ఎయిర్‌పోర్టుల నిర్మాణం కోసం డీపీఆర్ రెడీ చేస్తున్నారు.


03
ఇప్పుడు పెన్ పవర్ దిన పత్రికలో
కోర్టు పబ్లికేషన్ యాడ్స్
కేవలం
యాడ్ 500/-
'పో. 12 సెం.మీ, వె. 8 సెం.మీ'
'మరిన్ని వివరాలకు సంప్రదించండి '
93948 55244
షరతులు వర్తిస్తాయి


## బెజవాడ కార్పొరేషన్ పై ఆశకిరణ్ గురి

**విజయవాడ, ఫిబ్రవరి 18, పెన్ పవర్:** ఆంధ్రప్రదేశ్ రాజకీయాల్లో వంగవీటి కుటుంబానికి కాస్త ప్రత్యేక స్థానం ఉంటుంది. దివంగత వంగవీటి రంగా రాజకీయ వారసత్వం పై ఎప్పుడు ఏదో ఒక చర్చ మనం చూస్తూనే ఉంటాం. వంగవీటి రంగా కుమారుడు వంగవీటి రాధా రాజకీయాల్లో ఉన్నప్పటికీ, ఆయన పెద్దగా యాక్టివ్ గా లేరు.. అనే ఆవేదన రంగ అభిమానుల్లో కనపడుతూ ఉంటుంది. ఇక ఇప్పుడు రంగా కుటుంబం నుంచి ఆయన కుమార్తె ఆశ కిరణ్ రాజకీయాల్లోకి అడుగుపెట్టారు. ఏ పార్టీలో చేరకపోయినప్పటికీ, ప్రజల్లో ఉంటానంటూ ఆమె చేసిన ప్రకటనలపై రాష్ట్రవ్యాప్తంగా చర్చ జరిగింది. ఆమెకు తెలుగుదేశం( పార్టీ లేదా జనసేన పార్టీలు ఆహ్వానం పలుకుతున్నాయని వార్తలు కూడా వచ్చాయి.అయితే ఇప్పుడు మరో వార్త బెజవాడ రాజకీయాల్లో సంచలనంగా మారింది. వంగవీటి ఆశ కిరణ్, విజయవాడ మేయర్ అయ్యే అవకాశాలు ఉండొచ్చు ప్రచారం మొదలైంది. గత కార్పొరేషన్ ఎన్నికల్లో మహిళను అప్పటి వైసిపి ప్రభుత్వం మేయర్ గా ఎంపిక చేసింది. ఇప్పుడు అదే సాంప్రదాయాన్ని కొనసాగిస్తూ, కూటమి కూడా మహిళా నాయకురాలిని మేయర్ గా ఎంపిక చేసే అవకాశం ఉండవచ్చు. త్వరలోనే ఆమె జనసేన లేదా టిడిపిలో జాయిన్ అయ్యే అవకాశం ఉండవచ్చని.. ఈ ఏడాది చివర్లో జరగబోయే కార్పొరేషన్ ఎన్నికల్లో ఆమె కార్పొరేటర్ గా నిలబడే అవకాశాలు ఉండవచ్చును అంటూ హడావుడి మొదలైందికాపు సామాజిక వర్గ ఓటు బ్యాంకు చీలకుండా, కూటమి ప్రభుత్వం జాగ్రత్తలు తీసుకుంటుంది. జనసేన రూపంలో మెజారిటీ కాపు సామాజిక వర్గం కూటమి వైపు ఉండగా.. వంగవీటి కుటుంబం ద్వారా కొంత కాపు సామాజిక వర్గాన్ని తమ వైపుకు తిప్పుకోవాలని వైయస్ జగన్ భావిస్తున్నారు. అందుకే ఇప్పుడు వంగవీటి ఆశా కిరణ్ ద్వారా.. కాపు సామాజిక వర్గంలో చీలిక తీసుకురాకుండా ఉండే దిశగా అడుగులు పడుతున్నాయి. త్వరలోనే వంగవీటి రాధకు ఎమ్మెల్సీ లేదా రాజ్యసభ ఇచ్చే అవకాశం కూడా ఉంది. ఇక ఇదే సమయంలో వంగవీటి రంగా కుమార్తెకు కూడా విజయవాడ మేయర్ పదవిని ఖరారు చేస్తే భవిష్యత్తులో ఇబ్బందులు ఉండకపోవచ్చు. దీనిపై ఇప్పటికే కూటమి పెద్దలు నిర్ణయం తీసుకున్నట్లుగా కూడా సమాచారం.

## నెయ్యి టెండర్లలలో కొత్త పద్ధతికి శ్రీకారం

**తిరుమల, ఫిబ్రవరి 18,పెన్ పవర్:** తిరుమల శ్రీవారి లడ్డూ ప్రసాదం తయారీలో వినియోగించే ఆవు నెయ్యి కొనుగోలు ప్రక్రియలో తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ) విప్లవాత్మక సంస్కరణలకు శ్రీకారం చుట్టింది. లడ్డూ నాణ్యత, స్వచ్ఛత విషయంలో భక్తుల నమ్మకాన్ని నిలబెట్టేలా, పారదర్శకతకు పెద్దపీట వేస్తూ కొత్త విధానాన్ని అమలులోకి తెచ్చింది. చైర్మన్ బీఆర్ నాయుడు నేతృత్వంలోని నూతన టీటీడీ బోర్డు ఈ మేరకు కీలక నిర్ణయాలు తీసుకుంది.గతంలో, అంటే 2024కు ముందు, శ్రీవారి లడ్డూ ప్రసాదం నాణ్యత, రుచిపై భక్తుల నుంచి కొన్ని విమర్శలు, అనుమానాలు వ్యక్తమయ్యాయి. ఈ నేపథ్యంలో స్పందించిన టీటీడీ, నెయ్యి కొనుగోలు విధానాన్ని సమూలంగా మార్చాలని నిర్ణయించింది. ఇందులో భాగంగా పలు కఠిన నిబంధనలను ప్రవేశపెట్టింది. నెయ్యి నాణ్యత రవాణా సమయంలో దెబ్బతినకుండా ఉండేందుకు, సేకరణ భౌగోళిక పరిధిని గతంలో ఉన్న 1500 కిలోమీటర్ల నుంచి 800 కిలోమీటర్లకు తగ్గించారు. నెయ్యిని సరఫరా చేసే ట్యాంకర్లకు తప్పనిసరిగా జీపీఎస్ లాక్ సిస్టమ్‌ను ఏర్పాటు చేసి, రవాణాను నిరంతరం పర్యవేక్షించేలా చర్యలు తీసుకున్నారు.నాణ్యత పరీక్షల విషయంలోనూ రాజీపడకుండా కఠిన ప్రమాణాలను నిర్దేశించారు. డైరీల తయారీ సామర్థ్యాన్ని అంచనా వేయడానికి వీ=ా స్కోర్ బోర్డ్ విధానాన్ని, ఖీూా= 2.1.8 నిబంధనలతో పాటు మిల్క్ ఫ్యాట్ ప్యూరిటీ పరీక్షలు (×ూా 17678:2019), సెన్సరీ పారామీటర్స్ (×ూా జశీఎవ: 7770:1975) వంటివి తప్పనిసరి చేశారు.
ఈ సంస్కరణల్లో భాగంగా, 2024-25 సంవత్సరానికి గాను గుత్తాధిపత్యానికి తావివ్వకుండా మొత్తం 65 లక్షల కిలోల నెయ్యి సేకరణకు 7 విడతలుగా టెండర్లను నిర్వహించారు.
ఈ పారదర్శక ప్రక్రియలో 7 ప్రముఖ డైరీ సంస్థలు పాల్గొనగా, వాటికి దక్కిన టెండర్ల వివరాలు ఇలా ఉన్నాయి:

1. నందిని (ఖవీఖీ) - 4 టెండర్లు దక్కించుకుంది
2. మదర్ డైరీ - 2 టెండర్లు దక్కించుకుంది
3. ఇందాపూర్ డైరీ - 2 టెండర్లు దక్కించుకుంది
4. సంగం డైరీ - 1 టెండర్ దక్కించుకుంది
5. ప్రీమియర్ అగ్రి డైరీ - టెండర్ దక్కించుకోలేదు
6. కొల్హాపూర్ డైరీ (గోకుల్) - టెండర్ దక్కించుకోలేదు
7. గోవింద్ మిల్క్ - టెండర్ దక్కించుకోలేదుఈ మార్పుల ద్వారా భక్తులకు అత్యంత స్వచ్ఛమైన, నాణ్యమైన లడ్డూ ప్రసాదాన్ని అందించడమే తమ ప్రథమ కర్తవ్యమని టీటీడీ చైర్మన్ బీఆర్ నాయుడు స్పష్టం చేశారు. ఈ మేరకు ఆయన సోషల్ మీడియా ద్వారా ఓ అధికారిక పత్రికా ప్రకటనను విడుదల చేశారు.

## వేగంగా కాశీబుగ్గ ఫ్లైఓవర్ పనులు

**శ్రీకాకుళం, ఫిబ్రవరి 18 పెన్ పవర్:** శ్రీకాకుళం జిల్లాలోని కాశీబుగ్గలో ఫ్లైఓవర్ నిర్మాణ పనులలో వేగం పెరిగింది. కాశీబుగ్గ ఫైవంతెన పనులను ఏప్రిల్ నెలకల్లా పూర్తిచేస్తామని కేంద్రమంత్రి రామ్మోహన్ నాయుడు వెల్లడించారు. మంగళవారం రోజున ఫ్లైఓవర్ నిర్మాణ పనులను రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. అనంతరం పలాస ఆర్వోబీ పనులు, కేంద్రీయ విద్యాలయం పనుల పురోగతిని రామ్మోహన్ నాయుడు పరిశీలించారు. ఈ వివరాలను ఎక్స్ వేదికగా పంచుకున్నారు.ఏపీలో కొత్త ఫ్లైఓవర్ త్వరలోనే అందుబాటులోకి రానుంది. కాశీబుగ్గ ఫ్లైఓవర్ నిర్మాణాన్ని ఏప్రిల్ నాటికి పూర్తి చేస్తామని కేంద్ర మంత్రి కింజరాపు రామ్మోహన్ నాయుడు తెలిపారు. కాశీబుగ్గ ఫ్లైఓవర్ ఏప్రిల్ నాటికి పూర్తవుతాయని వెల్లడించారు. పలాస రైల్వే పైవంతెన, కేంద్రీయ విద్యాలయం పనులు జరుగుతున్న తీరును రామ్మోహన్ నాయుడు మంగళవారం పరిశీలించారు. ఈ సందర్భంగా మాట్లాడిన మంత్రి రామ్మోహన్ నాయుడు.. కాశీబుగ్గ ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ఏళ్లతరబడి సాగుతూ వచ్చాయన్నారు. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చాక దీనిపై ప్రత్యేక దృష్టి పెట్టి పనులను పూర్తి చేసేలా చర్యలు తీసుకున్నట్లు వివరించారు. కేంద్రీయ విద్యాలయంలోనూ వచ్చే ఏడాది నుంచి తాత్కాలికంగా తరగతులు నిర్వహించేలా చర్యలు తీసుకుంటున్నట్లు రామ్మోహన్ నాయుడు వెల్లడించారు.పలాస ప్రజల ఎన్నో ఏళ్ల కల అయిన పలాస ఆర్వోబీ ప్రాజెక్టు వేగంగా రూపుదిద్దుకోవడం ఆనందంగా ఉందని.. టీడీపీ కూటమి అధికారంలోకి వచ్చిన వెంటనే దీనికి అత్యున్నత ప్రాధాన్యం ఇచ్చామన్నారు. ఎన్నో ఏళ్లుగా పెండింగ్‌లో ఉన్న పనులను కూడా తిరిగి ప్రారంభించామని.. భారతీయ రైల్వే, జిల్లా యంత్రాంగం సమన్వయంతో నిర్మాణ పనులు వేగంగా కొనసాగుతున్నాయని రామ్మోహన్ నాయుడు వివరించారు. ప్రజలకు త్వరగా అందుబాటులోకి రావడానికి పనులను మరింత వేగవంతం చేయాలని అధికారులను ఆదేశించినట్లు తెలిపారు. పలాసా ఆర్వోబీ నిర్మాణం పూర్తి అయితే పలాస పట్టణంలో ట్రాఫిక్ రద్దీ తగ్గి ప్రయాణికులకు సౌకర్యవంతమైన రాకపోకలకు వీలు కలుగుతుందని వివరించారు. పలాసలో ఏర్పాటు చేయనున్న కేంద్రియ విద్యాలయం ద్వారా సాయుధ దళాల సిబ్బంది, కేంద్ర సంస్థల ఉద్యోగుల పిల్లలకు నాణ్యమైన విద్యా అవకాశాలు లభిస్తాయని వివరించారు.మరోవైపు కాశీబుగ్గ లెవల్ క్రాసింగ్ గేటు వద్ద ట్రాఫిక్ సమస్యలు ఎప్పటి నుంచో వేధిస్తున్నాయి. ప్రతి పది అరగంటకూ గేట్లు పడుతూ ఉండటంతో వాహనాల రాకపోకలకు అంతరాయం కలుగుతోంది. దీంతో ఇక్కడ ఫ్లైఓవర్ నిర్మించాలని నిర్ణయించారు. 2009లో ఫ్లైఓవర్ నిర్మాణ పనులు ప్రారంభమయ్యాయి. అయితే వివిధ కారణాలతో నిర్మాణ పనులకు అంతరాయం కలుగుతూ వచ్చింది. భూసేకరణ, నిర్వాసితులకు పరిహారం వంటి అంశాల కారణంగా నిర్మాణంలో జాప్యం జరుగుతోంది.

# కొడాలి, వల్లభనేని విఃషయంలో కిం కర్తవ్యం





**విజయవాడ, ఫిబ్రవరి 18, పెన్ పవర్:**
రాజకీయాల్లో కొన్ని నియోజకవర్గాలది ప్రత్యేక స్థానం. ముఖ్యంగా ఉమ్మడి కృష్ణాజిల్లాలోని గుడివాడ, గన్నవరం నియోజకవర్గాలు ఎప్పుడు హాట్ గానే ఉంటాయి. దీనికి కారణం అక్కడ వరుసగా కొడాలి నాని, వల్లభనేని వంశీ మోహన్ గెలుస్తూ రావడమే. ఇద్దరూ టిడిపి నుంచి తమ ప్రస్థానాన్ని ప్రారంభించిన వారి. అయితే ఉన్నఫలంగా వారిద్దరూ టిడిపి నాయకత్వంతో పాటు చంద్రబాబు తీవ్రంగా వ్యతిరేకించి వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలో చేరారు.. ఇద్దరూ ఫైర్ బ్రాండ్లే. చంద్రబాబుతో పాటు లోకేష్ పై వ్యక్తిగత విమర్శలు చేస్తూ రాష్ట్రంలోనే గుర్తింపు తెచ్చుకున్నారు. అయితే ఇప్పుడు కూటమి అధికారంలోకి రావడంతో ఒకరు జైలుకు వెళ్లి అనారోగ్యానికి గురయ్యారు. మరొకరు వెళ్లకుండానే ఆరోగ్యపరమైన సమస్యలను ఎదుర్కొన్నారు. అయితే ఆ ఇద్దరూ యాక్టివ్ కాకపోవడంతో ఏం చేయాలో వైయస్సార్ కాంగ్రెస్ పార్టీకి పాలు పోవడం లేదు.కొడాలి నాని 2004 నుంచి 2019 వరకు వరుసగా నాలుగు సార్లు గుడివాడ నుంచి గెలిచారు. రెండుసార్లు టిడిపి నుంచి ప్రాతినిధ్యం వహించారు. మరో రెండు సార్లు వైసీపీ తరపున గెలిచారు. జగన్మోహన్ రెడ్డి ఆయనకు మంత్రిగా అవకాశం ఇచ్చారు. అయితే వ్యక్తిగత దూకుడుతో వివాదాస్పద ముద్ర తెచ్చుకున్నారు కొడాలి నాని. 2024 ఎన్నికల్లో ఓడిపోయిన తర్వాత నియోజకవర్గానికి దూరమయ్యారు. అలా అనారోగ్యం బారిన పడ్డారు. అయితే ఇంతవరకు గుడివాడ నియోజకవర్గంలో యాక్టివ్ కాలేదు. అలాగని ప్రత్యామ్నాయ నేతను జగన్మోహన్ రెడ్డి నియమించలేదు. కొడాలి నాని విషయంలో వేరే ఆలోచన చేస్తే చెడ్డ పేరు రావడం ఖాయం. అందుకే కొడాలి నాని కోసం జగన్ సైతం ఎదురుచూస్తున్నట్లు అర్థమవుతోంది.మరోవైపు అనూహ్యంగా ఎమ్మెల్యేగా గెలిచారు వల్లభనేని వంశీ మోహన్. 2009 ఎన్నికల్లో విజయవాడ పార్లమెంట్ స్థానం నుంచి టీడీపీ అభ్యర్థిగా పోటీ చేసి ఓడిపోయారు. 2014లో మాత్రం గన్నవరం నుంచి పోటీ చేసి గెలిచారు అసెంబ్లీకి. ఐదేళ్లపాటు చంద్రబాబు నాయకత్వం పట్ల విధేయత గా ఉండేవారు. 2019లో రెండోసారి టిడిపి అభ్యర్థిగా పోటీ చేసి గెలిచారు. కానీ వైయస్సార్ కాంగ్రెస్ పార్టీలోకి ఫిరాయించారు. అది మొదలు చంద్రబాబుతో పాటు లోకేష్ ను టార్గెట్ చేసుకున్నారు. కూటమి అధికారంలోకి వచ్చిన తర్వాత కేసుల్లో చిక్కుకున్నారు. చాలా రోజులపాటు జైల్లో రిమాండ్ ఖైదీగా ఉండిపోయారు. ఈ క్రమంలో ఆయన అనారోగ్యానికి గురయ్యారు. ఇప్పటికీ వంశి నియోజకవర్గంలో యాక్టివ్ కాలేదు. అలాగని ప్రత్యామ్నాయ నేతకు ఇన్చార్జి బాధ్యతలు అప్పగించలేదు జగన్మోహన్ రెడ్డి.అయితే ఈ రెండు చోట్ల టిడిపి కూటమి పట్టు బిగిస్తోంది. రెండు చోట్ల టిడిపికి బలమైన ఎమ్మెల్యేలు ఉన్నారు. దూకుడు ప్రదర్శిస్తున్నారు. వీరి పనితీరు బాగున్నట్లు కూడా నివేదికలు వస్తున్నాయి. వచ్చే ఎన్నికల్లో మరోసారి వీరిద్దరే పోటీ చేయనున్నారు. అందుకే ఈ రెండు నియోజకవర్గాల విషయంలో జగన్మోహన్ రెడ్డి మల్ల గుల్లాలు పడుతున్నారు. వారిని తప్పిస్తే చెడ్డ పేరు వస్తుంది. అలాగని వారు యాక్టివ్ కావడం లేదు. ఈ విషయంలో ఏం చేయాలో జగన్మోహన్ రెడ్డికి పాలు పోవడం లేదని వైసీపీలో ప్రచారం నడుస్తోంది. చూడాలి మరి ఏం జరుగుతుందో..

# రాజోలులో రగులుతున్న జ్వాల

**కాకినాడ ఫిబ్రవరి 18, పెన్ పవర్:**
అంబేద్కర్ కోనసీమ జిల్లాలో రాజోలు అనగానే ఓ ప్రత్యేకత ఉంటుంది. జనసేన పార్టీ నుంచి వరుసగా రెండు సార్లు ఎమ్మెల్యే గెలిచిన నియోజకవర్గం అది. అదికూడా జనసేన పార్టీకి మొట్టమొదటి ఎమ్మెల్యేను గెలిపించి శుభారంభం ఇచ్చిన నియోజకవర్గం. ఈ నియోజకవర్గం అందుకే అంత ప్రత్యేకం. ఇదే విషయాన్ని ఏపీ డిప్యూటీ సీఎం, జనసేన పార్టీ అధినేత పవన్ కళ్యాణ్ కూడా చాలా సందర్భాల్లో ప్రస్తావించారు. రాజోలు ఒక చిరుదివ్వె లాంటిదని కూడా ఆయన ఎంతో సంతృప్తిని వ్యక్తం చేశారు. అయితే ఈ నియోజకవర్గంలో మాత్రం జనసేన ఎమ్మెల్యే పనితీరుపై ఆ పార్టీలోనే అసంతృప్తి జ్వాలలు రేగుతోన్నాయా అన్న ప్రశ్నకు అవుననే సమాధానం ఆపార్టీ నాయకుల నుంచే వినిపిస్తోంది. ఇదిలా ఉంటే ఇదే నియోజకవర్గంలో టీడీపీ తన ఉనికిని కాపాడుకునేందుకు కూడా భారీ స్థాయిలో ప్రయత్నిస్తోంది. మాజీ మంత్రి గొల్లపల్లి సూర్యారావు కుమార్తె గొల్లపల్లి అమూల్యను టీడీపీ నియోజకవర్గ ఇంచార్జ్‌గా నియమించింది. దీంతో రాజోలులో టీడీపీలో కొత్త జోష్ నెలకొంది. కూటమి ప్రభుత్వంలో ఏ కార్యక్రమానికైనా టీడీపీ, జనసేన, బీజేపీ నాయకులకు సమాచారం ఇవ్వాల్సిన పరిస్థితి ఉంటుంది. అయితే రాజోలు నియోజకవర్గంలో మాత్రం టీడీపీ ఇంచార్జ్‌గా ఉన్న అమూల్యకు చాలా ప్రభుత్వ కార్యక్రమాలకు అసలు సమాచారం ఇవ్వడం లేదన్నది ఆమె తన అనుచరుల వద్ద వాపోతున్నారట. ఇదే విషయాన్ని పార్టీ అధిష్టానానికి కూడా తెలిపినట్లు తెలుస్తోంది. నియోకవర్గాల్లో పలు నామినేటెడ్ పోస్టుల విషయంలోనూ కూడా కనీస సమాచారం ఇవ్వకుండా తనకు నచ్చిన వారినే నియమించుకుంటున్నారని, వారి పార్టీ వరకు పరవాలేదు కానీ టీడీపీ నుంచి నియమించిన వారి విషయంలో కూడా తన వ్యతిరేకులకు కట్టబెట్టి తనకు వ్యతిరేక వర్గాన్ని పెంచి పోషిస్తున్నారని అమూల్య వాదనగా తెలుస్తోంది. ఉదాహరణకు ఇటీవలే ఇచ్చిన అంతర్వేది ఆలయ కమిటీ ఛైర్మన్ విషయంలోనూ ఇదే జరిగిందన్నది అమూల్య వర్గీయుల వాదనగా వినిపిస్తోంది.

అంతర్వేది లక్ష్మి నరసింహస్వామి ఆలయ కమిటీ ఛైర్మన్ పదవిని టీడీపీ నేతకే ఇచ్చామని ఎమ్మెల్యే దేవవరప్రసాదరావు చెబుతున్నా ఈ సమాచారం తనకు చెప్పలేదని, తాను ప్రతిపాదించిన పేరు వేరే నాయకుడిది కాగా వారికి అనుకూలమైన వారికే పదవి కట్టబెట్టారన్నది అమూల్య మాటగా చెబుతున్నారు ఆమె అనుచరులు. ఇదే కాకుండా నియోజకవర్గంలో నియమించిన పలు నామినేటెడ్ పోస్టుల్లో టీడీపీకి ఇవ్వాల్సిన పదవుల్లో కూడా తన జోక్యం లేకుండా చేస్తున్నారని, నియోజకవర్గంలో అసలు ఒక ఇంచార్జ్ ఉన్నారన్న విషయాన్ని కూడా ఎమ్మెల్యే పట్టించుకోవడంలేదని అమూల్య బాధపడుతున్నట్టు తెలుస్తోంది.ప్రస్తుత పరిస్థితుల్లో జనసేన పార్టీ ప్రాతినిధ్యం వహిస్తోన్న నియోజకవర్గాల్లో టీడీపీ అధిష్టానం కూడా జోక్యం చేసుకుంటున్న సందర్భాలు చాలా తక్కవనే చెబుతున్నారు విశ్లేషకులు. ఇదే విషయం రాజోలు నియోజకవర్గంలో కూడా వర్తిస్తుందంటున్నారు. అందులోనూ జనసేన అధినేతకు రాజోలు నియోజకవర్గం అంటే మరింత ప్రత్యేకం కాగా ఇక్కడ ఎమ్మెల్యేగా ప్రాతినిధ్యం వహిస్తోన్న దేవ వరప్రసాదరావు మాజీ ఐఏఎస్ అధికారి కావడం, ఆయనకు అధినేతతో అత్యంత సాన్నిహిత్యం ఉండడం ఆయన మాటే వేదం అవుతుందంటున్నారు. ఈ పరిస్థితుల్లో అంతర్గతంగా జనసేన, టీడీపీ నేతల మధ్య అసంతృప్తి పరిస్థితులున్నా కూడా అవేమీ ఇరు పార్టీ నాయకత్వాలు పట్టించుకునే పరిస్థితి ఉండదని, లైట్ తీసుకుంటున్నాయంటున్నారు.ఇదిలా ఉంటే జనసేన పార్టీలోనే ఎమ్మెల్యేపై అసంతృప్తి జ్వాలలు కనిపిస్తున్నాయి.

నియోజకవర్గంలో ఇప్పటికే రెండు వర్గాలుగా అంతర్గత యుద్ధాలే జరుగుతున్నాయి.. అవి ఎంతలా అంటే సోషల్ మీడియా వేదికగా కూడా ఒకరిపై మరొకరు దుమ్మెత్తిపోసుకునేంత స్థాయిలో అంతర్గత విభేధాలు భగ్గుమంటుండగా కొందరైతే బాహాటంగా ఎమ్మెల్యే పనితీరుపై విమర్శలు గుప్పిస్తున్నారు. దీనికి తోడు ఇటీవల కాలంలో వైసీపీకకు చెందిన కొందరు జనసేన పార్టీలో దూరి ఎమ్మెల్యే అనుచరులుగా చక్రం తిప్పడం ముందు నుంచి పార్టీ జెండా మోసిన నాయకులు, కార్యకర్తలకు అసలు మింగుడు పడని అంశంగా మారింది. దీంతో ఎమ్మెల్యే తీరుపై కూడా కొందరు అధిష్టానానికి ఇప్పటికే ఫిర్యాదులు చేసినట్లు తెలుస్తోంది. జనసేన పార్టీలో అంతర్గత పోరు విషయం ఇలా ఉంటే ఇక టీడీపీలో కూడా రెండు వర్గాలుగా మాటల యుద్ధం సాగుతోంది. ఇంచార్జ్ అమూల్యపై బాహాటంగానే విమర్శలు గుప్పిస్తున్నారు ఆ పార్టీలోనే కొందరు నేతలు. అమూల్య ఒంటెద్దు పోకడలతో కొందరిని మాత్రమే వెంటేసుకుని వెళు న్నారని ఆరోపిస్తున్నారు. మొత్తం మీద రాజోలు నియోజకవర్గంలో అటు జనసేన, ఇటు టీడీపీలో అంతర్గత కోల్డ్ వార్ అయితే జరుగుతోందంటున్నారు.

# 26న మేయర్, డిప్యూటీ మేయర్ ఎన్నికలు

**ఏలూరు, ఫిబ్రవరి 18, పెన్ పవర్:**
ఆంధ్రప్రదేశ్ లోని నెల్లూరు, ఏలూరు నగరపాలక సంస్థల్లో ఖాళీగా ఉన్న మేయర్, డిప్యూటీ మేయర్ పదవుల భర్తీకి ముహూర్తం ఖరారైంది. ఈ నెల 26వ తేదీన ఈ కీలక స్థానాలకు ఎన్నికలు నిర్వహించనున్నట్లు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ప్రకటించింది. ఈ మేరకు ఏపీ ఎన్నికల కమిషనర్ నీలం సాహ్ని ఈ మేరకు కీలక ఆదేశాలు జారీ చేశారు.ఎన్నికల నిర్వహణలో భాగంగా పారదర్శకతను పాటించాలని, సంబంధిత పాలకవర్గ సభ్యులకు, ఎక్స్ అఫీషియో సభ్యులకు ఈ నెల 20వ తేదీలోగా సమాచారం అందజేయాలని కమిషనర్ స్పష్టం చేశారు. ఈ ప్రక్రియకు సంబంధించి నెల్లూరు, ఏలూరు జిల్లాల కలెక్టర్లకు, ఆయా నగరపాలక సంస్థల కమిషనర్లకు రాష్ట్ర ఎన్నికల కమిషన్ ఇప్పటికే స్పష్టమైన మార్గదర్శకాలను పంపిందినిర్ణీత షెడ్యూల్ ప్రకారం, ఈ నెల 26వ తేదీ ఉదయం 11 గంటలకు కౌన్సిల్ ప్రత్యేక సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికల ప్రక్రియను పూర్తి చేయాల్సి ఉంటుంది. ఒకవేళ అనివార్య కారణాల వల్ల లేదా ఏవైనా ఇతర ఇబ్బందుల వల్ల ఆ రోజు సమావేశం నిర్వహించలేని పరిస్థితి తలెత్తితే, మరుసటి రోజు అంటే 27వ తేదీన తప్పనిసరిగా సమావేశం ఏర్పాటు చేసి ఎన్నికలు నిర్వహించాలని ఆదేశాల్లో పేర్కొన్నారుఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం స్థానిక సంస్థల ఎన్నికల్లో బీసీ రిజర్వేషన్ల ఖరారుకు సంబంధించి ఒక కీలక నిర్ణయం తీసుకుంది. స్థానిక సంస్థల్లో 34 శాతం రిజర్వేషన్ల అమలును సుసాధ్యం చేసేలా, బీసీల జనాభాపై లోతైన అధ్యయనం చేయడానికి ఒక డెడికేటెడ్ కమిషన్‌ను ప్రభుత్వం నియమించనుంది. దీనికి సంబంధించిన అధికారిక ఉత్తర్వులు నేడు లేదా రేపు వెలువడే అవకాశం ఉంది. ఈ మేరకు ఏకసభ్య కమిషన్‌ను నియమించే ప్రతిపాదనకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు ఇప్పటికే ఆమోదముద్ర వేశారు.రిటైర్డ్ ఐఏఎస్ అధికారి రాజీవ్ రంజన్ మిశ్రాను ఈ డెడికేటెడ్ కమిషన్‌గా నియమించే అవకాశాలు మెండుగా ఉన్నాయి. రిజర్వేషన్ల ఖరారుకు అవసరమైన అధ్యయనాన్ని పూర్తి చేయడానికి ప్రభుత్వం ఈ కమిషన్‌కు 30 నుంచి 45 రోజుల గడువును ఇచ్చేలా ప్రణాళికలు సిద్ధం చేస్తోంది. రాష్ట్రవ్యాప్తంగా బీసీల వెనుకబాటుతనాన్ని ఈ కమిషన్ క్షుణ్ణంగా పరిశీలించనుంది. ఈ అధ్యయనం కోసం ప్రస్తుతం రాష్ట్రవ్యాప్తంగా స్వర్ణ గ్రామ మరియు స్వర్ణ వార్డు సచివాలయాల సిబ్బంది నిర్వహిస్తున్న సమగ్ర కుటుంబ సర్వే (యూనిఫైడ్ ఫ్యామిలీ సర్వే) డేటాను కమిషన్ ప్రామాణికంగా తీసుకోనుంది. ఈ సర్వే ద్వారా సేకరించిన గణాంకాలను విశ్లేషించి, రిజర్వేషన్ల అమలుపై కమిషన్ ప్రభుత్వానికి నివేదిక సమర్పించనుంది

## జైషా.. నఖ్వీ కాదు.. భారత్, పాక్ మ్యాచ్ జరగడానికి చక్రం తిప్పిన అసలు హీరో ఎవరంటే..?





**హైదరాబాద్ పెన్ పవర్:** ఇస్లామాబాద్: టీ20 వరల్డ్ కప్ 2026లో ఇండియా, పాకిస్తాన్ మ్యాచ్ విజయవంతంగా ముగిసింది. 2026, ఫిబ్రవరి 15న కొలంబోలోని ప్రేమదాస స్టేడియంలో జరిగిన ఈ హై ఓల్టేజ్ మ్యాచులో ఆల్ రౌండ్ షోతో అదరగొట్టిన భారత్ 61 పరుగుల తేడాతో దాయాది దేశాన్ని చిత్తుచేసింది. అయితే.. ఈ మ్యాచుకు ముందు ఎన్ని నాటకీయ పరిణామాలు చోటు చేసుకున్నాయో అందరికీ తెలిసిందే. వరల్డ్ కప్ నుంచి బంగ్లాదేశ్?ను ఐసీసీ భర్తరఫ్ చేయడం.. బంగ్లాకు మద్దతుగా ఇండియా మ్యాచును బాయ్ కాట్ చేస్తున్నట్లు పాకిస్తాన్ ప్రకటించడం.. దీంతో ఇండియా, పాక్ మ్యాచ్ జరుగుతుందా లేదా అని అభిమానుల్లో టెన్షన్.

ఈ క్రమంలో రంగంలోకి దిగిన ఐసీసీ పాకిస్తాన్?తో చర్చలు జరిపి ఎట్టకేలకు ఇండియా, పాక్ మ్యాచ్ యధావిధిగా జరిగేలా చూసింది. బాయ్ కాట్ విషయంలో పాక్ యూటర్న్ తీసుకుని ఈ మ్యాచ్ సక్సెస్ ఫుల్?గా జరగడంలో ఐసీసీ చైర్మన్ జై షా కీ రోల్ ప్లే చేసినట్లు ఊహాగానాలు వినిపించాయి. కానీ చిరకాల ప్రత్యర్థుల మధ్య మ్యాచ్ షెడ్యూల్ ప్రకారం జరిగేలా చక్రం తిప్పింది ఐసీసీ, ఐసీసీ చైర్మన్ జై షా కాదంట. శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్నాయకే ఈ హై ఓల్టేజ్ మ్యాచ్ జరగడం చక్రం తిప్పిన అసలైన హీరో అంట. ఈ విషయాన్ని స్వయంగా పాకిస్తాన్ క్రికెట్ బోర్డు (పీసీబీ) చైర్మన్ మొహ్సిన్ నఖ్వీ వెల్లడించాడు.శ్రీలంక అధ్యక్షుడు అనుర కుమార దిస్నాయకే సకాలంలో జోక్యం చేసుకుని టీ20 వరల్డ్ కప్?లో భారత్, పాక్ మ్యాచ్ జరిగేలా కృషి చేశారని నఖ్వీ పేర్కొన్నారు. ఇండియా, పాక్ మ్యాచ్ విజయవంతంగా జరగడంలో కృషి చేసినందుకు దిస్నాయకేకు ధన్యవాదాలు తెలుపుతున్నానని అన్నాడు. దిస్నాయకే తమ రాష్ట్రపతి, ప్రధానికి ఫోన్ చేసి ఇండియా, పాక్ మ్యాచ్ నిర్వహణకు ఒప్పించారని తెలిపారు. దిస్నాయకే కాల్ చేసిన వెంటనే ఇండియాతో మ్యాచ్ ఆడేందుకు ప్రభుత్వం తమకు అనుమతి ఇచ్చిందని నఖ్వీ వెల్లడించారు. సకాలంలో జోక్యం చేసుకుని 2 బిలియన్ల మంది ప్రజలకు వినోదం అందించిన అసలైన హీరో దిస్నాయకే అని నఖ్వీ కొనియాడారు. భద్రతా పరమైన కారణాలతో టీ20 వరల్డ్ కప్?లో ఇండియాలో పర్యటించేందుకు బంగ్లాదేశ్ నిరాకరించింది. తమ మ్యాచులను ఇండియా బయట నిర్వహించాలని బంగ్లా ఐసీసీని కోరింది. కానీ ముందుగానే షెడ్యూల్ ఖరారు కావడంతో బంగ్లా అభ్యర్థనను ఐసీసీ తిరస్కరించింది. మెగా టోర్నీ నుంచి బంగ్లాదేశ్?ను భర్తరఫ్ చేసి స్కాట్లాండ్?కు అవకాశం ఇచ్చింది.

బంగ్లాదేశ్?ను భర్తరఫ్ చేయడంతో ఆ జట్టుకు మద్దతుగా టీ20 వరల్డ్ కప్?లో ఇండియాతో మ్యాచ్?ను బాయ్ కాట్ చేయాలని పాక్ నిర్ణయించుకుంది. ఇండియా, పాక్ మ్యాచ్ రద్దు అయితే భారీగా ఆర్థిక నష్టం వచ్చే అవకాశం ఉండటంతో ఐసీసీ రంగంలోకి దిగి చర్చలు జరిపింది. 2026 టీ20 వరల్డ్ కప్?కు ఇండియాతో పాటు అతిథ్యమిస్తోన్న శ్రీలంక కూడా పాకిస్తాన్?తో సంప్రదింపులు జరిపింది.

శ్రీలంకలోని కొలంబోలో జరగనున్న ఇండియా, పాక్ మ్యాచ్ రద్దు అయితే తమకు తీవ్రమైన ఆర్థిక నష్టం వాటిల్లుతోందని.. ఈ మేరకు శ్రీలంక ప్రెసిడెంట్ దిస్నాయకే పాక్ ప్రభుత్వానికి లేఖ రాశారు. ఐసీసీ, శ్రీలంక బోర్డు చర్చలతో దిగొచ్చిన పాక్ బాయ్ కాట్ విషయంలో యూటర్న్ తీసుకుని ఇండియాతో మ్యాచ్ ఆడేందుకు అంగీకరించింది.

## శివమ్ దూబే దంచుడు... భారత్ భారీ స్కోరు

- టీ20 వరల్డ్ కప్‌లో శివమ్ దూబే విధ్వంసక బ్యాటింగ్
- కేవలం 31 బంతుల్లో 6 ఫోర్లు, 4 సిక్సర్లతో 66 పరుగులు
- ఆరంభంలో తడబడ్డా.. భారత్ భారీ స్కోరు నమోదు
- సూర్యకుమార్, తిలక్ వర్మ, హార్దిక్ పాండ్యా కీలక పరుగులు
- నెదర్లాండ్స్ ముందు 194 పరుగుల టార్గెట్

టీ20 వరల్డ్ కప్‌లో భాగంగా నెదర్లాండ్స్‌తో జరుగుతున్న గ్రూప్-ఏ చివరి లీగ్ మ్యాచ్‌లో భారత బ్యాటర్ శివమ్ దూబే విధ్వంసకర ఇన్నింగ్స్‌తో చెలరేగాడు. కేవలం 31 బంతుల్లో 4 ఫోర్లు, 6 సిక్సర్లతో 66 పరుగులు చేసి జట్టు భారీ స్కోరు చేయడంలో కీలక పాత్ర పోషించాడు. దూబే మెరుపులతో టీమిండియా నిర్ణీత 20 ఓవర్లలో 6 వికెట్లకు 193 పరుగుల భారీ స్కోరు నమోదు చేసింది.అహ్మదాబాద్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచ్‌లో టాస్ గెలిచి బ్యాటింగ్ ఎంచుకున్న భారత్‌కు ఆరంభంలోనే ఎదురుదెబ్బ తగిలింది. ఓపెనర్ అభిషేక్ శర్మ (0) డకౌట్‌గా వెనుదిరిగాడు. మరో ఓపెనర్ ఇషాన్ కిషన్ (18) వేగంగా ఆడినా ఎక్కువసేపు క్రీజులో నిలవలేకపోయాడు. అనంతరం క్రీజులోకి వచ్చిన తిలక్ వర్మ (31), కెప్టెన్ సూర్యకుమార్ యాదవ్ (34) ఇన్నింగ్స్‌ను చక్కదిద్దే ప్రయత్నం చేశారు. వీరిద్దరూ నిలకడగా ఆడి వికెట్ల పతనాన్ని అడ్డుకున్నారు.అనంతరం క్రీజులోకి వచ్చిన శివమ్ దూబే, హార్దిక్ పాండ్యా (30)తో కలిసి స్కోరు బోర్డును పరుగులు పెట్టించాడు. ముఖ్యంగా దూబే తనదైన శైలిలో భారీ షాట్లతో నెదర్లాండ్స్ బౌలర్లపై విరుచుకుపడ్డాడు. హార్దిక్ కూడా మూడు సిక్సర్లతో రాణించాడు. ఆఖర్లో



రింకూ సింగ్ (6 నాటౌట్) కూడా ఓ సిక్సర్ బాదడంతో భారత్ భారీ స్కోరు అందుకుంది. నెదర్లాండ్స్ బౌలర్లలో లోగాన్ వాన్ బీక్ 3 వికెట్లు, ఆర్యన్ దత్ 2 వికెట్లు తీశారు.

## టీ20 ర్యాంకింగ్స్... నెంబర్ వన్ పీఠం అభిషేక్ దే.. టాప్-10లోకి ఎంటరైన ఇషాన్ కిషన్

**టీ20 బ్యాటింగ్ ర్యాంకింగ్స్‌లో అభిషేక్ శర్మ అగ్రస్థానం పదిలం**
**భారీగా ఎగబాకి టాప్ 10లోకి దూసుకొచ్చిన ఇషాన్ కిషన్**
**ఆల్ రౌండర్ల జాబితాలో సైమ్ అయూబ్ నంబర్ 1**
**బౌలింగ్‌లో రెండో స్థానానికి ఎగబాకిన రషీద్ ఖాన్**

**హైదరాబాద్ పెన్ పవర్:** అంతర్జాతీయ క్రికెట్ కౌన్సిల్ (ఐసీసీ) తాజాగా విడుదల చేసిన టీ20 ప్లేయర్ ర్యాంకింగ్స్‌లో భారత ఓపెనర్ అభిషేక్ శర్మ తన అగ్రస్థానాన్ని నిలబెట్టుకున్నాడు. ప్రస్తుతం జరుగుతున్న టీ20 ప్రపంచకప్‌లో అతను పేలవ ఫామ్‌తో ఇబ్బంది పడుతున్నప్పటికీ, బ్యాటింగ్ జాబితాలో నంబర్ వన్ ర్యాంక్‌ను కాపాడుకోవడం విశేషం. మరోవైపు, విధ్వంసక వికెట్ కీపర్ బ్యాటర్ ఇషాన్ కిషన్ మరిన్ని స్థానాలు ఎగబాకి టాప్-10లోకి ప్రవేశించాడు.టీ20 ప్రపంచకప్‌లో భాగంగా అమెరికా, పాకిస్థాన్‌లపై డకౌట్ అయిన అభిషేక్ ఫామ్ గురించి ఆందోళనలు వ్యక్తమయ్యాయి. అయినప్పటికీ, అతను బ్యాటింగ్ శిఖరాగ్రాన తన ఆధిక్యాన్ని కొనసాగించాడు. ఇక, ప్రపంచకప్‌లో వరుసగా రెండో హాఫ్ సెంచరీ నమోదు చేసిన ఇషాన్ కిషన్ ఏకంగా 17 స్థానాలు మెరుగుపరుచుకుని 8వ ర్యాంకును దక్కించుకున్నాడు. కేవలం 40 బంతుల్లో 77 పరుగులు చేసి 'ప్లేయర్ ఆఫ్ ది మ్యాచ్' అవార్డు గెలుచుకోవడం అతనికి కలిసొచ్చింది. శ్రీలంక ఆటగాడు పతుమ్ నిస్సంక మూడో స్థానానికి చేరుకున్నాడు.ఆల్ రౌండర్ల జాబితాలో పాకిస్థాన్‌కు చెందిన సైమ్ అయూబ్ అగ్రస్థానానికి చేరుకున్నాడు. భారత్‌పై మూడు వికెట్ల ప్రదర్శనతో, జింబాబ్వే కెప్టెన్ సికందర్ రజాను వెనక్కి నెట్టి నంబర్ వన్



అయ్యాడు.బౌలర్ల ర్యాంకింగ్స్‌లో ఆఫ్ఘనిస్థాన్ స్పిన్నర్ రషీద్ ఖాన్ ఒక స్థానం ఎగబాకి రెండో ర్యాంకుకు చేరుకున్నాడు. దీంతో అగ్రస్థానంలో ఉన్న భారత బౌలర్ వరుణ్ చక్రవర్తికి అతను మరింత చేరువయ్యాడు. భారత బౌలర్లు అక్షర్ పటేల్ (14వ ర్యాంక్), జస్ప్రీత్ బుమ్రా (15వ ర్యాంక్) కూడా తమ స్థానాలను మెరుగుపరుచుకున్నారు.



యాషికా అన్నంద్ బోల్డ్ గాంభీర్యంతో ఫ్రేమ్‌ని నిప్పులు చెరిగారు

## మరీ ఇంత గ్యాప్ అంటే ఎలా కార్తికేయ?

సినీ ఇండస్ట్రీలో సక్సెస్ కు టాలెంట్ ఎంత అవసరమో.. వరుస సినిమాలతో సందడి చేస్తుండడం కూడా అంతే అవసరం. ఒక సినిమా తర్వాత మరొక మూవీకి మధ్య కాస్త బ్రేక్ ఉండడం అన్ని విధాలుగా మంచిదే కానీ.. ఆ గ్యాప్ మరీ ఎక్కువైతే మాత్రం ప్రేక్షకుల్లో ఐడెంటిటీ తగ్గిపోవడం ఖాయం. ఇప్పుడు ఇదే పరిస్థితి యంగ్ అండ్ టాలెంటెడ్ హీరో కార్తికేయ గుమ్మకొండ విషయంలో కనిపిస్తోంది.కార్తికేయ అంటే వెంటనే అందరికీ గుర్తు రాకపోయినా.. ఆర్ఎక్స్ 100 మూవీ హీరో అంటే మాత్రం టక్కున గుర్తుకొస్తారు. దర్శకుడు అజయ్ భూపతి తెరకెక్కించిన ఆ సినిమా అప్పట్లో సంచలన విజయం సాధించింది. ఆ చిత్రంతో కార్తికేయకు మంచి గుర్తింపు వచ్చింది. యూత్ లో ప్రత్యేకమైన ఫ్యాన్ బేస్ కూడా క్రియేట్ అయింది. అదే సమయంలో అప్ కమింగ్ మూవీలపై అందరి దృష్టి పడింది.ఆ తర్వాత బెదురు లంక వంటి పలు తెలుగు చిత్రాల్లో హీరోగా నటించి తనకంటూ ప్రత్యేక స్థానం సంపాదించుకున్నారు కార్తికేయ. కథకు ప్రాధాన్యం ఉన్న పాత్రలను ఎంచుకుంటూ ప్రయోగాలు చేశారు. హీరోగా మాత్రమే కాకుండా విలన్ గా కూడా నటించగల టాలెంట్ ఉన్న నటుడిగా పేరు తెచ్చుకున్నారు. అందుకు ఎగ్జాంపుల్ గా కోలీవుడ్ స్టార్ అజిత్ కుమార్ నటించిన వాలిమై సినిమాలో విలన్ పాత్రలో మెప్పించారు. ఆ పాత్ర ఆయనకు తమిళ ప్రేక్షకుల్లో గుర్తింపు తీసుకొచ్చింది.అయితే గత కొంతకాలంగా కార్తికేయ నుంచి కొత్త ప్రాజెక్టుల అనౌన్స్మెంట్లు లేకపోవడం అభిమానులను నిరాశపరుస్తుంది. 2024లో వచ్చిన భజే వాయు వేగం మూవీ తర్వాత ఆయన నుంచి మరో సినిమా గురించి క్లారిటీ రాలేదు. ఆ సినిమా కూడా పెద్దగా ఆశించిన స్థాయిలో విజయాన్ని అందుకోకపోవడంతో ఆయన అప్ కమింగ్ ప్రాజెక్టులపై చర్చలు జరుగుతున్నాయి.ఇండస్ట్రీలో వినిపిస్తున్న టాక్ ప్రకారం, కార్తికేయ తన తదుపరి సినిమా షూటింగ్ ను పూర్తి చేసి టీజర్ తో సడెన్ గా సర్ప్రైజ్ ఇవ్వాలని ప్లాన్ చేస్తున్నారట. భజే వాయు వేగం విషయంలో కూడా ఇదే ప్లాన్ ఫాలో అయ్యారని చెబుతున్నారు. అయితే ఆ విషయం ఎంతవరకు నిజమో క్లారిటీ లేదు. కానీ ఇలాంటి ప్లాన్లు ఎప్పుడూ వర్కౌట్ అవుతాయనే గ్యారెంటీ లేదు.ప్రస్తుత రోజుల్లో ప్రేక్షకులు సోషల్ మీడియాలో ఎప్పటికప్పుడు అప్డేట్స్ కోరుకుంటున్నారు. కనీస సమాచారం లేకుండా హీరో పూర్తిగా కనిపించకుండా ఉంటే, ఆసక్తి తగ్గిపోవడం సహజం. దీంతో స్టార్ ఇమేజ్ దెబ్బతినే ప్రమాదం ఉంది. ఏదేమైనా కార్తికేయ వంటి టాలెంటెడ్ నటుడు కెరీర్ లో ఇలాంటి పెద్ద గ్యాప్ తీసుకోవడం రిస్క్ అనే చెప్పాలి. సరైన కథ, ప్లాన్ తో ప్రేక్షకుల ముందుకు వస్తేనే ఆయన మళ్లీ ఫామ్ లోకి రావచ్చు. ఇకపై కార్తికేయ ఎలాంటి నిర్ణయాలు తీసుకుంటారో వేచి చూడాలి.





పాలక్ తివారీ ఎత్నిక్ గాంభీర్యంతో మెరిసి పోయాడు

Printed by Published by GANTYADA APPARAO on behalf of GANTYADA APPARAO, printed at D.NO: 49-1-35, MIRIYALAPALEM CENTER, RAILWAY STATION ROAD, ONGOLE MANDAL, prakasam district, Andhrapradesh-523001. and published at Dno 6-5-25, medara bazar, 16 th ward, near Oid bus stand, Bapatla editor GANTYADA APPARAO. Mobile : 9059465965, RNI : APTEL/25/A2233, editorpenpower@gmail.com